WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
94940 54338
https://youtube.com/@PrabhathaSuryuduNews

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ,రంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 04, ఎడిటర్,చెరుకు ఉపేందర్, పేజిలు : 8, వెల రూ. 5, గురువారం - 05 - జూన్ - 2025

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## పోలండ్ అధ్యక్షుడిగా కరోల్ ఎన్నిక



పోలండ్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో కన్జర్వేటివ్ లా అండ్ జస్టిస్ పార్టీకి చెందిన కరోల్ నవ్‌రొకి(42) ఎన్నికయ్యారు.

వార్సా: పోలండ్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో కన్జర్వేటివ్ లా అండ్ జస్టిస్ పార్టీకి చెందిన కరోల్ నవ్‌రొకి(42) ఎన్నికయ్యారు. అత్యంత ఉత్కంఠగా సాగిన పోరులో నొరొకికి 50.89% శాతం ఓట్లు రాగా, ప్రత్యర్థి, వార్సా మేయర్ రఫాల్ ట్రస్ కోవ్‌స్కీకి మిగతా 2లో

## నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

ఆఫ్రికా దేశం నైజీరియా ను భారీ వర్షాలు ముంచెత్తాయి.

ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి.



ఆఫ్రికా దేశం నైజీరియా ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య మిగతా 2లో

## అమెరికాలో తెలుగు విద్యార్థులకు

# న్యాయ సహాయం చేస్తాం

### కేసీఆర్ దూతగా ఈ మాట ఇస్తున్నా

### రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి

అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు.

ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు.

అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే ఆ విద్యార్థితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురి అవుతుందన్నారు.

అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు



నిర్ణయం తీసుకున్నామన్నారు.

విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని కేటీఆర్ సూచించారు.

స్థానిక చట్టాలతో పాటు ఇక్కడి పరిస్థితులను ప్రతీ

ఏ దేశమేగినా.. ఏ పీటమెక్కినా.. పుట్టిన గడ్డ పేరు వినగానే ఎవరికైనా పులకింత కలుగుతుందని.. డల్లాస్‌లో జై తెలంగాణ అని అందరూ నినదించినప్పుడు గుండెలనిండా మన ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగిందన్నారు.

ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు.

అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని తెలిపారు.

అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు.ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక మిగతా 2లో

## మనుషులకు ఆధార్..

## భూములకు భూధార్



❄తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా ఎర్రపాలెంలో జరిగిన భూభారతి సదస్సులో పాల్గొని ప్రసంగించారు.

❄రైతుల భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025ను అమలు చేస్తున్నామని అన్నారు. మిగతా 2లో

## కాపులపై చంద్రబాబుకు

## ఎందుకంత కోపం?



- ముద్రగడ పద్మనాభం ఒంటరి కాదు.
- కాపులపై చంద్రబాబుకు ఎందుకంత కోపం? అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలదీశారు.
- కోర్టు కొట్టేసిన కేసును మళ్లీ తిరగతోడితే కాపు సమాజం తరపున ఒక కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.

తాడేపల్లి: కాపులపై చంద్రబాబుకు ఎందుకంత కోపం? అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మిగతా 2లో

## రాష్ట్రంలో రెడ్ బుక్

# పాలన నడుస్తోంది

వెన్నుపోటు దినంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

ఇటీవల గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన ఘటనలో పోలీసులు జాన్ విక్టర్, కరీముల్లా, రాకేష్ అనే ముగ్గురు యువకులను గంజాయి విక్రయం ఆరోపణలతో నడిరోడ్డుపై లాఠీలతో కొట్టిన విషయం తెలిసిందే. ఈ దాడిలో జాన్ విక్టర్ తవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు. కాగా ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ సీఎం జగన్.. తెనాలిలో విక్టర్ కుటుంబాన్ని పరామర్శించారు.



ఇటీవల గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన ఘటనలో పోలీసులు జాన్ విక్టర్, కరీముల్లా, రాకేష్ అనే ముగ్గురు యువకులను గంజాయి విక్రయం ఆరోపణలతో నడిరోడ్డుపై లాఠీలతో కొట్టిన విషయం తెలిసిందే.ఈ దాడిలో జాన్ విక్టర్ తవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు. కాగా ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మిగతా 2లో

## జూన్ 4.. రాష్ట్ర రాజకీయాల్లో

# చరిత్ర సృష్టించిన రోజు

నాటి గెలుపుపై ప్రజలకు ధన్యవాదాలు

నాటి ప్రజా తీర్పుతో ఉన్మాద పాలన కొట్టుకుపోయిందని వ్యాఖ్య

వచ్చే నాలుగేళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ప్రకటన

కూటమి పార్టీల కార్యకర్తలు, నేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రబాబు ట్వీట్


ఏపీ ఎన్నికల ఫలితాలు వచ్చి ఏడాది అయిన సందర్భంగా నాటి ప్రజా తీర్పుపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు.

నాటి ప్రజాతీర్పుతో ఉన్మాద పాలన కొట్టుకుపోయిందన్నారు

వచ్చే నాలుగేళ్లలో కూటమి ప్రభుత్వంలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు.

నాటి గెలుపుపై ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి పార్టీల కార్యకర్తలు, నేతలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

"జూన్ 4....ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు... ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు... అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు... సైకో పాలనకు అంతం పలికి... ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు... ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు... ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు... పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు....ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం.



ఏ ఎ ీ ఎన్నికల ఫలితాలు వచ్చి ఏడాది అయిన సందర్భంగా నాటి ప్రజా తీర్పుపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. నాటి ప్రజాతీర్పుతో ఉన్మాద పాలన కొట్టుకుపోయిందన్నారు. వచ్చే నాలుగేళ్లలో కూటమి ప్రభుత్వంలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. నాటి గెలుపుపై ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి పార్టీల కార్యకర్తలు, నేతలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు."జూన్ 4....ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు... ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు... అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు... సైకో పాలనకు అంతం పలికి... ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు... మిగతా 2లో

## 'జగన్‌కు దమ్ముంటే లోకేష్‌తో డిబేట్‌కు రావాలి'



⌘ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రేపటి(జూన్ 4)కి ఏడాది పూర్తవుతుంది.

⌘ఈ ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే.

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రేపటి(జూన్ 4)కి ఏడాది పూర్తవుతుంది. ఈ ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో మిగతా 2లో




## నోటీస్ కాదు..

## నన్ను సస్పెండ్ చేయండి

- ఇటీవల కాలంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై పెదవి విరుస్తూ వస్తున్న గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్.. మరోసారి తన అసంతృప్తి వెళ్లగక్కారు.
- ప్రధానంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వర్క్ షాపుకు రాజాసింగ్ దూరంగా ఉన్నారు. మిగతా 2లో

# 'ఓర్వలేకనే.. వెర్రి కూతలు'

### వెన్నుపోటు దినం కాదు... పశ్చాత్తాప దినం చేసుకోండి

వైసీపీ రాక్షస పాలనకు ఏడాది క్రితం ప్రజలు ముగింపు పలికారన్న అనగాని

కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శ

తల్లికి, చెల్లెళ్లకు వెన్నుపోటు పొడిచిన జగన్ ను ప్రజలు నమ్మరని వ్యాఖ్య



ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కానుంది. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం దూసుకెళ్తుందిఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు.

## భారీ వర్షాలతో సతమతమవుతున్న ఈశాన్య

# రాష్ట్రాలకు అండగా ఉంటాం

### ముస్లిం ఓట్ల కోసమే బుజ్జగింపు రాజకీయాలు

బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలను ప్రోత్సహిస్తున్నారు

బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధ్వజం

భారీ వర్షాలతో సతమతం అవుతున్న ఈశాన్య రాష్ట్రాలకు అన్నివిధాలా అండగా ఉంటామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.



భారీ వర్షాలతో సతమతం అవుతున్న ఈశాన్య రాష్ట్రాలకు అన్నివిధాలా అండగా ఉంటామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. ఈ వర్షాల నేపథ్యలో అస్సాం, మిగతా 2లో

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com


# పోలండ్ అధ్యక్షుడిగా కరోల్ ఎన్నిక

49.11% ఓట్లు పోలయ్యాయి. రెండు వారాల క్రితం జరిగిన మొదటి రౌండ్ ఓటింగ్ సమయంలో ఈయూ, నాటో అనుకూల పార్టీల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాలు తేటతెల్ల మయ్యాయి.సాయంత్రం ప్రకటించిన ఎగ్జిట్ పోల్ ఫలితాల్లో రఫాల్ ట్రస్‌కోవ్‌స్కీ ముందంజలో ఉన్నారు. కేవలం రెండు గంటల్లోనే ఫలితం తారుమారవడం గమనార్హం. ఓటమిని అంగీకరించిన ట్రస్‌కోవ్‌స్కీ సోమవారం నవ్‌రొకికి అభినందనలు తెలిపారు. మాజీ బాక్సర్, చరిత్రకారుడు, అయిన నవ్‌రొకికి ఎటువంటి రాజకీయ అనుభవం లేదు. నవ్‌రొకికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ప్రకటించడం విశేషం. ఆయనకే గెలుపు అవకాశాలున్నాయని కూడా వ్యాఖ్యానించారు. నవ్‌రొకి ఎన్నికల కార్యక్రమాల్లో అమెరికా జెండాలు సైతం కనిపించడం గమనార్హం. వైట్‌హౌస్‌కు రావా లంటూ నెల క్రితమే నవ్‌రొకిని ట్రంప్ ఆహ్వానించారు.

# నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి ముసా కాంబోకు విలేకరులకు తెలిపారు.నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వరదలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.

# కాపులపై చంద్రబాబుకు ఎందుకంత కోపం?

మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలదీశారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కోర్టు కొట్టేసిన కేసును మళ్లీ తిరగతోడితే కాపు సమాజం తరపున ఒక కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. కాపులను బీసీల్లోకి చేర్చుతానని 2014 ఎన్నికలకి ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీని అమలు చేయాలని ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేశారు. ఆయన పిలుపుతో అన్ని రాజకీయ పార్టీల్లోని కాపులు మద్దతు తెలిపారని అంబటి రాంబాబు వివరించారు."తుని సభ సమయంలో రైలు తగులపడితే కాపులే నిప్పు పెట్టారని కేసులు పెట్టారు. ముద్రగడ కుటుంబ సభ్యులు మీద దాడి చేసి, ఆయన్ని నిర్బంధించారు. అప్పుడు నేను, దాసరి నారాయణరావు, చిరంజీవి, రామచంద్రయ్య తదితరులంతా హైదరాబాదులో సమావేశం అయ్యాం. ముద్రగడ పద్మనాభం ఒంటిరి కాదు. ఆయన వెనుక మా కాపుజాతి అంతా ఉంది. కాపు ఉద్యమ కారుల మీద పెట్టిన కేసులను జగన్ తొలగించారు. కోర్టు సైతం కేసులను కొట్టేసింది. అలాంటి కేసులను తిరగదోడటం వెనుక చంద్రబాబుకు దురుద్దేశం ఉంది" అని అంబటి రాంబాబు మండిపడ్డారు."దీనిపై మేమంతా సమావేశం నిర్వహించి ఒక కార్యాచరణను రూపొందిస్తాం. చంద్రబాబు, హోంమంత్రికి తెలియకుండా జీవో వచ్చిందా?. అలా వచ్చి ఉంటే వారంత అసమర్థులు మరెవరు ఉండరు. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తానని చంద్రబాబు మోసం చేశారు. తనది దేగ కన్ను అని చెప్పుకున్న చంద్రబాబుకు తెలియకుండానే జీవో వచ్చిందా?. చంద్రబాబుది దేగ కన్ను కాదు, గుడ్డికన్ను. తన ప్రభుత్వంపై తానే విచారణ జరిపించుకోవటం చంద్రబాబుకు సిగ్గుచేటు. కాపు సమాజానికి చంద్రబాబు సమాధానం చెప్పాలి" అని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు.

# 'జగన్‌కు దమ్ముంటే లోకేష్‌తో డిబేట్‌కు రావాలి'

ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై మంత్రి వాసంశెట్టి సుభాష్ కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో 70 శాతం హామీలు నెరవేర్చిందని అన్నారు.సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతుందని మంత్రి వాసంశెట్టి వెల్లడించారు. ఈ క్రమంలో గత వైసీపీ ప్రభుత్వ పాలన పై విమర్శలు గుప్పించారు. నమ్మి అధికారం ఇస్తే మాజీ సీఎం జగన్ ప్రజలను వెన్నుపోటు పొడిచారని మంత్రి ఆరోపించారు. ఈ తరుణంలో వైసీపీ రేపు వెన్నుపోటు దినం నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు.ఉర్సాపై వైఎస్ జగన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో వైఎస్ జగన్‌కు దమ్ముంటే మంత్రి నారా లోకేష్‌తో డిబేట్‌కు రావాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ సవాల్ చేశారు. బడుగు బలహీన వర్గాల వెన్నుపోటు దారుడు మాజీ సీఎం వైఎస్ జగన్ అని ఆయన దుయ్యబట్టారు. డైవర్ట్ పాలిటిక్స్ వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య అని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌కు మద్దతుగా జగన్ వెళ్లడం దారుణమన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్‌ను కామెడీగా చూస్తున్నారని మంత్రి వాసంశెట్టి ఎద్దేవా చేశారు.

# నోటీస్ కాదు.. నన్ను సస్పెండ్ చేయండి

హైదరాబాద్: ఇటీవల కాలంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై పెదవి విరుస్తూ వస్తున్న గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్.. మరోసారి తన అసంతృప్తి వెళ్లగక్కారు. ప్రధానంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వర్క్ షాపుకు రాజాసింగ్ దూరంగా ఉన్నారు. పలువురు నేతలు ఈ వర్క్ షాపుకు దూరం కాగా, అందులో రాజాసింగ్ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్‌కు పార్టీ అధిష్టానం నోటీసులు ఇవ్వబోతుందనే వార్త మీడియాలో చక్కర్లు కొడుతోంది. ప్రధానంగా దీనిపై స్పందించిన రాజాసింగ్.. ' మీడియాలో ఒక వార్త నడుస్తుంది, రాజాసింగ్‌కు నోటీస్ ఇవ్వడానికి పార్టీ ప్లాన్ చేస్తోందనే చర్చ తెరపైకి వచ్చింది. ఒకవేళ అదే నిజమైతే నోటీస్ కాదు.. ఏకంగా నన్ను సస్పెండ్ చేయండి' అంటూ రాజాసింగ్ సంచలన ప్రకటన చేశారు. అదే సమయంలో కొన్ని అనుచిత వ్యాఖ్యలు కూడా చేశారు రాజాసింగ్. ఒకవేళ నన్ను సస్పెండ్ చేస్తే అప్పుడు అందరి జాతకం బయటపెడతా. ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగింది అనే నిజం చెప్పి అందరి జాతకం ప్రజలు ముందు పెడతా' అని రాజాసింగ్ పేర్కొన్నారు.ఇదిలా ఉంచితే, గత కొంతకాలంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై రాజాసింగ్ గుర్రుగా ఉన్నారు. పార్టీకి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్.. రాజాసింగ్ వద్దకు వెళ్లి రాజీ చేసే యత్నం చేశారు. పార్టీ అభివృద్ధి కలిసి నడవాలని రాజాసింగ్‌కు సూచించారు. ఆ సమయంలో బండి సంజయ్‌తో జరిగిన సఫలం అయినట్లు కనిపించినా తాజా ఎపిసోడ్‌తో రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వంతో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమైనట్లు ఆయన తాజా వ్యాఖ్యల్ని బట్టి తెలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మనుషులకు ఆధార్.. భూములకు భూధార్



తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా ఎర్రపాలెంలో జరిగిన భూభారతి సదస్సులో పాల్గొని ప్రసంగించారు.రైతుల భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025ను అమలు చేస్తున్నామని అన్నారు. మనుషులకు ఆధార్ నంబర్ లాగా భూములకు భూధార్ నంబర్ అనే ఏకైక గుర్తింపు సంఖ్యను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ భూధార్ నంబర్ ద్వారా భూమి యజమాని, సర్వే నంబర్, విస్తీర్ణం, స్వభావం వంటి వివరాలను సులభంగా, పారదర్శకంగా తెలుసుకోవచ్చని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులను తారుమారు చేసి, రైతులకు ఇబ్బందులు కలిగించారని ఆయన ఆరోపించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి కార్యక్రమం ద్వారా రెవెన్యూ సదస్సులను జూన్ 3 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోందని, ఇందులో సాదాబైనామా, మ్యూటేషన్, సర్వే నంబర్ తప్పులు, వారసత్వ సమస్యలు, నిషేధిత భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.ఖమ్మం జిల్లాలో బోనకల్లు, నేలకొండపల్లి వంటి మండలాల్లో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించగా, జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం విస్తరించారు. ఎర్రపాలెం సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి.. భూధార్ వ్యవస్థ రైతులకు భూ రికార్డులను డిజిటలైజ్ చేసి, సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలకు నాందిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని, అధికారులు ఫీల్డ్ ఎంక్వైరీ ద్వారా వీటిని పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం రైతులకు న్యాయం చేయడంతో పాటు, భూ రికార్డులలో పారదర్శకతను తీసుకొస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.భూ సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించే ఉద్దేశంతో ప్రభుత్వం తలపెట్టిన రెవెన్యూ సదస్సులు ఇవాళ్టి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొదలయ్యాయి.అన్ని రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ నేతృత్వంలోని బృందం 'ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో' కొత్త రెవెన్యూ చట్టంపై అవగాహన, భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నారు. రెవెన్యూ సేవలను సరళతరం చేయడంతో పాటు భూ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి -2025 చట్టాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ చట్టంపై ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పైలట్ ప్రాజక్టు కింద జిల్లాకో మండలాన్ని ఎంపిక చేసి అవగాహన సదస్సులు నిర్వహించారు. తాజాగా ప్రభుత్వ ఆదేశాలతో ఇవాళ్టి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. నేటి నుంచి అధికారులు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ఖమ్మం జిల్లాలో రెవెన్యూ సదస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించగా మిగతా జిల్లాల్లో నూ అధికారులు రెవెన్యూ సదస్సులు కొనసాగిస్తున్నారు.

# జూన్ 4.. రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు

ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు... ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు... పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు....ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి, సంక్షేమాన్ని అందిస్తూ... అభివృద్ధి పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాం. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు. జై ఆంధ్రప్రదేశ్.. జై జై ఆంధ్రప్రదేశ్!" అంటూ చంద్రబాబు తన 'ఎక్స్' పోస్టులో రాసుకొచ్చారు.దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు.మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు.ప్రభుత్వ పాలనలో స్పేస్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగువేసింది. ఇందులో భాగంగా సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఇస్రో-ఆర్టీజీఎస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఐదేళ్ల పాటు సాగే ఈ ఒప్పందం ద్వారా శాటిలైట్ చిత్రాలు, శాస్త్రీయ సమాచారంతో [illegible] ప్లాట్‌ఫామ్‌ను మరింతగా అభివృద్ధి చేయనున్నారు. ఇది వ్యవసాయం, వాతావరణం, విపత్తుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక తదితర విభాగాల్లో 42కి పైగా అప్లికేషన్లలో పనిచేయనుంది. ఆధునిక సాంకేతికతలను సమన్వయం చేసి... విపత్తుల నిర్వహణలో మెరుగైన ఫలితాలు అందించి ప్రజల భద్రతకు దోహదపడుతుంది. [illegible] ప్లాట్‌ఫామ్ శాటిలైట్‌లు, డ్రోన్లు, ×శీ పరికరాలు, సెన్సార్లు, మొబైల్ ఫోన్ల ఫీడ్, సీసీటీవీ వంటి వనరుల నుంచి డేటాను సమగ్రంగా సేకరించి ప్రజలకు [illegible] రూపంలో తక్షణ హెచ్చరికలు, సూచనలు చేస్తుంది. ఈ ఒప్పంద ద్వారా ముఖ్యంగా విపత్తు నిర్వహణలో ప్రజలకు అత్యంత ఖచ్చితమైన సమాచారం త్వరితగతిన చేరవేసే అవకాశం లభిస్తుంది. ఇస్రో డైరెక్టర్ రాజరాజన్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ మధ్య జరిగిన కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష మంది టెక్ అప్రెంటీస్ ల శిక్షణా కార్యక్రమం

దేశవ్యాప్తంగా ఐటీ పరిశ్రమ స్థితిగతులు, ఏపీలో టెక్ అవకాశాలపై నాస్కామ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సచివాలయంలో నాస్కామ్ అధ్యక్షుడు రాజేష్ నంబియార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ శ్రీనివాసన్ , నాస్కామ్ ఆర్ అండ్ డీ హెడ్ శివప్రసాద్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఐటీ రంగంలో ఏపీని ముందుకు తీసుకువెళ్లేందుకు స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని ప్రోత్సహించాల్సిన అంశాలపై సీఎం నాస్కామ్ ప్రతినిధులతో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ, ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో సాంకేతికత జోడింపు వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఐటీ పరిశ్రమకు అవసరమైన టెక్ నిపుణుల్ని తయారు చేసేందుకు టెక్ అప్రెంటీస్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా నాస్కామ్ ను సీఎం కోరారు. ఆంధ్రప్రదేశ్ లో లక్ష మంది టెక్ అప్రెంటిస్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించటం ద్వారా ఐటీ కంపెనీలకు అవసరమైన మానవ వనరులను అందించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

విశాఖ, తిరుపతిలలో ఏఐ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్స్

విశాఖ, తిరుపతిలో జిల్లా స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్ ఏర్పాటుకు నాస్కామ్ ప్రతిపాదన చేసింది. భూ సంబంధిత అంశాలు, వైద్యారోగ్యం, విద్యా రంగాల్లో ఓపెన్ ఏఐ ల్యాబ్ లు ఏర్పాటు చేసి పౌరసేవల్ని అందించొచ్చని వెల్లడించింది. బిల్డ్ ఇండియా ఇన్నోవేషన్ పైప్ లైన్ కార్యక్రమాన్ని బలోపేతం చేసేలా ఏపీలో గ్రామీణ టెక్ సొల్యూషన్స్ కు అవకాశం ఉందని నాస్కామ్ వివరించింది. వ్యవసాయం, వైద్యారోగ్యం, వాతావరణం ఇతర అంశాల్లో ఏఐ సాంకేతికతతో వందకు పైగా గ్రామీణ స్టార్టప్స్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు నాస్కామ్ ప్రతినిధులు సీఎంకు వివరించారు.తెలంగాణ రైజింగ్-2047 నినాదంతో పదేళ్లలో రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్ది, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశంలోనే గాక ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నంలో ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం సీఎం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థులకు న్యాయ సహాయం చేస్తాం

ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే ఆ విద్యార్థితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురి అవుతుందన్నారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని కేటీఆర్ సూచించారు.స్థానిక చట్టాలతో పాటు ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్-డల్లాస్ లో చదువుకుంటున్న విద్యార్థులతో కేటీఆర్ మాట్లాడారు. యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అమెరికా పోవాలన్నా, చదువుకోవాలన్నా ఎన్నో వ్యయ, ప్రయాసలకు గురయ్యే వాళ్ళమన్న కేటీఆర్, ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్నాయని, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో ఇండియా పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని తెలిపారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని అన్నారు.రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని చెప్పారు. కానీ 14 ఏళ్ల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారన్నారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కేటీఆర్ కోరారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారుపొజిషన్‌లో ఉన్నా.. అపోజిషన్‌లో ఉన్నా తమకు తెలంగాణ, ఇండియానే ఫస్ట్ ప్రయారిటీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.డల్లాస్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ, బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటంతో సాధించిన రాష్ట్రం తెలంగాణ అని.. ఉద్యమ రథసారథి కేసీఆర్ పాలనలో కేవలం పదేళ్ల వ్యవధిలోనే దేశంలోనే నెంబర్ వన్ స్టేట్‌గా ఎదిగిందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మోస్ట్ సక్సెస్ ఫుల్ స్టార్టప్ స్టేట్‌గా తెలంగాణ నిలిచిందని, ఇంత అమోఘమైన అభివృద్ధిని సాధించిన రాష్ట్రం దేశంలో మరొకటి లేదన్నారు. ఇండియాకే ఎకనామిక్ ఇంజన్‌గా తీర్చిదిద్దిన ఘనత ముమ్మాటికీ కేసీఆర్‌కే దక్కిందన్నారు. జననీ జన్మభూమిశ్చా స్వర్గాదపీ గరీయసీ అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన కేటీఆర్.. 'కర్మభూమి మీద కార్యదక్షులై వర్ధిల్లండి.. కానీ జన్మభూమి రుణం కూడా తీర్చుకోవాలి' అని ఎన్ఆర్ఐలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టమని విజ్ఞప్తి చేశారు. సంకల్పం, పట్టుదల, చిత్తశుద్ధి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని రాష్ట్రం దేశానికి చాటిచెప్పిందని సగర్వంగా ప్రకటించారు.మళ్లీ మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని.. తిరిగి కేసీఆర్ సీఎం అవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. ఏ దేశమేగినా.. ఏ పీటమెక్కినా.. పుట్టిన గడ్డ పేరు వినగానే ఎవరికైనా పులకింత కలుగుతుందని.. డల్లాస్‌లో జై తెలంగాణ అని అందరూ నినదించినప్పుడు గుండెలనిండా మన ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగిందన్నారు. ఒకనాడు తెలంగాణ అనగానే కరువు, కన్నీళ్లు, ఆకలి చావులు, ఎన్‌కౌంటర్లు గుర్తొచ్చేవని, పడావుబడ్డ భూములు, పాడుబడ్డ బావులు, మొండి గోడలు, ఎండిపోయిన చెరువులు, బొంబాయి, దుబాయ్ , బొగ్గు బాయి లాంటి తెలంగాణ బతుకుల్ని ఒక దశాబ్ద కాలంలోనే కేసీఆర్ సంపూర్ణంగా మార్చారని చెప్పారు. 2014లో తెలంగాణ జీఎస్‌డీపీ నాలుగున్నర లక్షల కోట్లయితే తాము అధికారం నుంచి దిగిపోయే నాటికి 15 లక్షల కోట్లు అని తెలిపారు. ఆర్థిక విజ్ఞానం లేని వాళ్లు తెలివితక్కువ తనంతో అప్పుల మీద అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని.. అప్పు చేసి తెలంగాణ పప్పుకూడు తినలేదని.. అప్పుచేసి ఆర్థిక చక్రాన్ని తిప్పి ఆదాయాన్ని పోగుచేసి సంపద సృష్టించి రాష్ట్రంలోని పేదలకు పంచామని వివరించారు. తుమ్మలు మొలిచిన కాకతీయుల కాలువల్లో ఆగకుండా నీళ్లు పారడానికి కారణం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పారు. శివాలయంగా మారిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాళేశ్వరంతోనే పునరుజ్జీవనం పొందిందన్నారు. త్రీ గోర్జెస్ డ్యాం కట్టడానికి చైనా వాళ్లకి 16 ఏళ్లు పట్టిందని.. కానీ ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తెలంగాణలో నాలుగేళ్లలో నిర్మించిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు. 371 పిల్లర్లు ఉండే మూడు బరాజుల్లో రెండు పిల్లర్లకు నష్టం జరిగితే మొత్తం ప్రాజెక్టు కూలిపోయిందని.. వృథా అయిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విషప్రచారాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తే కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందని కాంగ్రెస్ దాన్ని పట్టించుకోవడం లేదన్నారు.

# 'ఓర్వలేకనే.. వెర్రి కూతలు'




ఇప్పటికే సీఎం చంద్రబాబు రాష్ట్రానికి పలు సంస్కరణలు తీసుకొచ్చిన విషయం తెలిసిందే.అయితే.. కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ నేతలు చూడలేకపోతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. అభివృద్ధిని ఓర్వలేకనే వైసీపీ నేతలు 'వెన్నుపోటు దినం' అంటూ వెర్రి కూతలు కూస్తున్నారని మంత్రి అనగాని మండిపడ్డారు.ఈ క్రమంలో వెన్నుపోటు దినమంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. నమ్మి అధికారం ఇస్తే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఈ తరుణంలో ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి వైఎస్ జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని మంత్రి అనగాని సూచించారు.తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచిన వైఎస్ జగన్‌ను ప్రజలు నమ్మట్లేదని ఆయన తెలిపారు. వైసీపీ అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వైసీపీ పరిస్థితి గుండుసున్నా అని విమర్శించారు. సరిగ్గా ఏడాది(జూన్ 4న) క్రితం రాష్ట్రంలో రాక్షస పాలనకు ఎండ్ కార్డ్ పడింది. ఈ క్రమంలో వైసీపీ నేతలు జూన్ 4న వెన్నుపోటు దినం కాదు పశ్చాత్తాప దినంగా నిర్వహించుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ రాక్షస పాలనకు సరిగ్గా ఏడాది క్రితం ప్రజలు చరమగీతం పాడారని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజలను తీవ్రంగా వేధించిన నాటి పాలకులకు ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజలు చాచి కొట్టినట్లు బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన మంత్రి... మాజీ ముఖ్యమంత్రి జగన్, వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.గత ఐదేళ్లలో ప్రజలకు చేసిన మోసానికి జగన్ నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని, కానీ అందుకు భిన్నంగా 'వెన్నుపోటు దినం' అంటూ కొత్త నాటకాలకు తెరలేపారని అనగాని ఎద్దేవా చేశారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ నాలుగో తేదీని వైసీపీ నాయకులు 'పశ్చాత్తాప దినం'గా జరుపుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు మేలు జరుగుతుండటాన్ని చూసి వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే వారికి అలవాటైన రీతిలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.తల్లికి, సొంత చెల్లెళ్లకే వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఉన్న జగన్‌ను ప్రజలు ఎలా విశ్వసిస్తారని అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు. ఆయన ఇదే రకమైన వైఖరితో ముందుకు సాగితే, రాష్ట్రంలో వైసీపీ పరిస్థితి పూర్తిగా దిగజారి, చివరికి సున్నాకు చేరుకుంటుందని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తోందని, దీనిని చూసి ఓర్వలేని వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# భారీ వర్షాలతో సతమతమవుతున్న ఈశాన్య రాష్ట్రాలకు అండగా ఉంటాం

అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం ముఖ్యమంత్రులు, మణిపూర్ గవర్నర్‌తో మాట్లాడానని ఆయన చెప్పారు.ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఎలాంటి సాయం అవసరమైనా చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టంచేశారు.భారీ వర్షాలతో పలు ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రమాదాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో వర్షాల కారణంగా 34 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. అస్సాంలోని సుమారు 20 జిల్లాల్లో 80 వేలమందికిపైగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గణాంకాలు చెప్తున్నాయి. మిగతా రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం ముస్లింల ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్‌ను, వక్ఫ్ సవరణ బిల్లును గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం కోల్‌కతాలో బీజేపీ నేతలు, కార్యకర్తల సమావేశంలో అమిత్ షా ప్రసంగించారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మమతా బెనర్జీ శకం 2026లో ముగుస్తుందని తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకిస్తున్న ముఖ్యమంత్రికి మహిళలు తగిన గుణపాఠం నేర్పడం ఖాయమని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నరేంద్ర మోదీ ప్రభుత్వం అణచివేయడాన్ని మమతా బెనర్జీ భరించలేపోతున్నారని విమర్శించారు. ఓటు బ్యాంక్‌ను కాపాడుకొనేందుకు ఎంతకైనా దిగజారుతున్నారని ఆక్షేపించారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో పశ్చిమబెంగాల్ వ్యక్తులు కూడా మరణించారని, అయినప్పటికీ మమతా బెనర్జీ నోరెత్తలేదని తప్పుపట్టారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బెంగాల్‌లోని ముర్షీదాబాద్‌లో జరిగిన హింసాకాండ వెనుక తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ హస్త ఉందని అమిత్ షా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతోనే బంగ్లాదేశ్ నుంచి బెంగాల్‌లోకి అక్రమ వలసలు కొనసాగుతున్నాయని చెప్పారు. వసలదార్ల కోసం సరిహద్దులు తెరిచేశారని విమర్శించారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కేవలం రాష్ట్ర భవిష్యత్తుతోనే కాకుండా.. దేశ భద్రతతో ముడిపడి ఉన్నాయని అమిత్ షా స్పష్టంచేశారు. బంగ్లాదేశ్ నుంచి వలసలను ఆపే సత్తా బీజేపీకి మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఎన్నికల్లో హింసను ఆశ్రయించకుండా డిపాజిట్లు అయినా తెచ్చుకోలగరా? అని మమతా బెనర్జీకి సవాలు విసిరారు. ఇదిలా ఉండగా, అమిత్ షా ఆరోపణలను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఖండించింది. సరిహద్దుల రక్షణ కేంద్ర హోంశాఖ పరిధిలోనే ఉంటుందని గుర్తుచేసింది. బంగ్లాదేశ్ నుంచి వలసదార్లు రాకుండా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోంది

మాజీ సీఎం జగన్.. నేడు తెనాలిలో విక్టర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జగన్.. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని మండిపడ్డారు. ఈ దాడి పోలీసుల వికృత చర్య అని, రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారి పోయిందని, ఇందుకు తెనాలి ఘటనే నిదర్శనం అని పేర్కొన్నారు.ప్రభుత్వ వ్యతిరేక గొంతులను అణగదొక్కుతున్నారాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలంటే కూటమి ప్రభుత్వానికి చిన్నచూపని అన్నారు. గొడవను ఆపే ప్రయత్నం చేసినందుకే మంగళగిరి నుంచి కొట్టుకుంటూ తీసుకువచ్చి, నడిరోడ్డుపై దాష్టీకానికి పాల్పడ్డారని అన్నారు. తాము బడుగు బలహీన వర్గాల వైపే ఉంటామని, వారికి అన్యాయం జరిగితే సహించబోమని జగన్ స్పష్టం చేశారు.ఏపీ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రేపటి(జూన్ 4)కి ఏడాది పూర్తి కానుంది. ఈ క్రమంలో వైఎస్సార్సీపీ కూటమి ప్రభుత్వం ఈ ఏడాదిలో రాష్ట్రానికి చేసేందేమి లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరిచారని విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో వెన్నుపోటు దినోత్సవం నిర్వహిస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పాలనలో ప్రజలకు సంక్షేమం దూరమైందని వైఎస్ జగన్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విధ్వంసం సృష్టిస్తుందని.. అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ క్రమంలో తమ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన పథకాలను రద్దు చేశారని తెలిపారు. కానీ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ఇలాంటి పాలనను ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఈ క్రమంలో రేపు(బుధవారం) వెన్నుపోటు దినోత్సవానికి మద్ధతుగా రాష్ట్ర ప్రజలు తరలి రావాలని మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని.. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి(%ూ జీుస్త్రుఅ వీశీష్టుఅ =వ.ఎ.ఎ%) అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. మా హయాంలో ప్రతీ వర్గానికి సంక్షేమం అందింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వం(%జష్ఠుఅతీుఎఎబ +శీజ్%)లో ప్రతి వ్యవస్థ నీరుగారింది. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద 3,600 కోట్ల రూపాయిలు బకాయిలు పేరుకుపోయాయి. విద్యారంగం పూర్తిగా నాశనమైంది. వైద్య రంగం దివాళా తీసింది. రైతు భరోసా లేదు. ఉచిత పంటల బీమా, ఈ-క్రాప్ లేదు. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఏమాత్రం మంచిది కాదు.

## సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కటైన అమలు చేశారా..? అన్నీ కట్టు కథలే..!




**అమరావతి,:** కడప జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. జూన్ 4న రాష్ట్ర వ్యాప్తంగా “వెన్నుపోటు దినం”గా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చని కారణంగా ఈ నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన తెలిపారు. జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, స్థానిక అధికారులకు దీనిపై వినతి పత్రాలు సమర్పించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. మోసాలకు, కుట్రలకు, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబే అంటూ వ్యాఖ్యానించారు. ప్రజలను బలహీనపరిచే పని ఆయన ఎప్పుడూ చేస్తారు. ఎన్నికల హామీలు అన్ని అబద్ధాలు. సూపర్ సిక్స్ అని చెప్పిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను బయపెట్టి, బెదిరించి మహానాడుకి తరలించారు. ఇది మహానాడు కాదు.. అబ్బా కొడుకుల డబ్బా నాడు అంటూ ఘాటుగా స్పందించారు. ప్రజలకు ఏమీ మేలు చేయలేదు.. కేవలం జగన్ భజన తప్ప ఫలితాలేమీ లేవు.. కొత్తగా ‘ఆరు శాసనాలు’ అనే పేరుతో మరోసారి కట్టు కథలు వినిపిస్తున్నారని విమర్శించారు. అలాగే ఇతర నాయకులతో పోలిస్తే వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్ నాయకత్వం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించడంలో మహానేత వైఎస్సార్ పాత్రను మరువలేం. తర్వాత ఆ స్థాయిని జగన్ అందుకున్నారు. కానీ, చంద్రబాబుని చెప్పుకుంటే ఒక్క మంచి పథకం కూడా గుర్తుకు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఈ సమావేశం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలతో పాటు, జూన్ 4న జరగబోయే నిరసన కార్యక్రమాలకు రంగం సిద్ధం చేసినట్లు స్పష్టం చేసింది.

## “అలా జరిగితే పాకిస్తాన్ 4 భాగాలుగా విడిపోయేది”..



**న్యూఢిల్లీ,:** 1971 భారత్-పాకిస్తాన్ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. “1971లో మన భారత నేవీ పాకిస్తాన్ రెండుగా విభజించింది, ఆపరేషన్ సిందూర్‌లో నావికాదళం తన పూర్తి బలాన్ని ప్రదర్శించి ఉంటే, పాకిస్తాన్ ఇప్పటికే రెండు కాదు, నాలుగు భాగాలుగా విడిపోయేది” అని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఆపరేషన్ సిందూర్ కేవలం వార్మ్-అప్ మాత్రమే అని పాకిస్తాన్‌ని హెచ్చరించారు. పాక్ ఏదైనా మళ్లీ దుశ్చర్యకు పాల్పడితే, ఈసారి నేవీ కూడా రంగంలోకి దిగుతుందని, అప్పుడు పాకిస్తాన్‌కి ఏం జరుగుతుందో దేవుడికే తెలుసని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ నేవీ చాలా వేగంగా, నిర్ణయాత్మకంగా స్పందించిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన 96 గంటల్లోనే సముద్రంలో మన బలగాలు మోహరించాయని, సర్ఫేజ్ టూ సర్ఫేజ, సర్ఫేజ్ టూ ఎయిర్ మిస్సైళ్లను విజయవంతంగా పరీక్షించామని చెప్పారు. సుదూర లక్ష్యాలను ఖచ్చితత్వంతో దాడులు చేయడం భారతదేశ సంకల్పం, సంసిద్ధతకు స్పష్టమైన సంకేతం అని, ఇది పాకిస్తాన్‌ని రక్షణాత్మక వైఖరిలోకి నెట్టిందని అన్నారు.

## పాకిస్తాన్ వైమానిక స్థావరాలను నిమిషాల్లో నాశనం చేశాం..

**న్యూఢిల్లీ,:** ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత దళాలు నిమిషాల్లోనే పాకిస్తాన్ లోని వైమానిక స్థావరాలను నాశనం చేశామని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. ఇది న్యూ ఇండియా అని, భారత్ తన బలాన్ని ప్రదర్శించిందని ప్రధాని శుక్రవారం బీహార్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ అన్నారు. ఉగ్రవాద దాడి మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటామని గతంలో తాను హామీ ఇచ్చానని, ఉగ్రవాద ప్రధాన కార్యాలయాలను ధ్వంసం చేసి వాగ్దానాన్ని నిలబెట్టుకున్నానని చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత బీహార్ గడ్డపై నుంచి నుంచి ప్రధాని మాట్లాడుతూ.. ” ఉగ్రవాదులు, వారి మద్దతుదారులు ఎక్కడ ఉన్నా విడిచిపెట్టం, భూమి అంచుల వరకు వేటాడుతాం” అని ప్రకటించారు. “పహల్గామ్ సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత నేను బీహార్‌కు వచ్చాను మరియు ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేస్తామని బీహార్ నేల నుండి దేశానికి హామీ ఇచ్చాను. వారికి ఊహకు అందని శిక్ష విధించబడుతుందని నేను చెప్పాను. ఇప్పుడు నేను బీహార్‌కు తిరిగి వచ్చాను, నా వాగ్దానాన్ని నెరవేర్చాను. పాకిస్తాన్‌లో కూర్చుని మన సోదరీమణుల సిందూరాన్ని నాశనం చేసిన వారిపై ప్రతీకారం తీర్చుకున్నాం. మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను శిథిలాలుగా మార్చింది. పాకిస్తాన్, ప్రపంచం సిందూర్ శక్తిని చూసింది” అని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, ఉగ్రవాదం తిరిగి తలెత్తడానికి ప్రయత్నించినప్పుడల్లా దానిపై దాడి చేస్తూనే ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. “ఆపరేషన్ సిందూర్‌లో శత్రువులు భారత్ బలాన్ని చూశారు. మన అంబులపొదిలో ఒకే ఒక బాణం ఉందని అర్థం చేసుకోవాలి, ఉగ్రవాదం ముగిసే వరకు ఈ పోరాటం ముగియదు. ఉగ్రవాదం మళ్లీ తలెత్తితే, భారత్ దానిని అణిచివేస్తుంది'' అని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



ఏటూర్ నాగారం ( ప్రభాత సూర్యుడు): ఏటూరు నాగారం కొండాయి గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోని పేదవారికి సొంత ఇంటి కళను నిజం చేసే ఉద్దేశంతో ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్లు పట్టాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి వాసం సతీష్ కుమార్ పట్టాల పంపిణీ చేశారు మొత్తం కొండాయి గ్రామ పంచాయతీ లో దొడ్ల మరియు దొడ్ల కొత్తూరు మల్యాల కలిపి మొత్తం 29 మంది ఇందిరమ్మ ఇళ్ళకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని సెక్రటరీ సతీష్ కుమార్ తెలిపారు

## చిలుకూరు లారీ ఓనర్ అసోసియేషన్స్ సభ్యుడికి ఆర్థిక సాయం అందజేత



చిలుకూరు( ప్రభాత సూర్యుడు): మండల కేంద్రంలోని బేతవోలు గ్రామానికి చెందిన లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు ఎస్ డి నన్నేసాహెబ్ ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. స్పందించిన అసోసియేషన్ సభ్యులు మొత్తం 33 వేల రూపాయలు వారి యొక్క కుటుంబ అవసరాల నిమిత్తం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె నన్నేసాయం, ప్రధాన కార్యదర్శి గన్న ప్రసాద్ ,వట్టికూటి వెంకటేశ్వర్లు, పెంచు సాహెబ్, బాలా గౌడ్, బెల్లంకొండ భద్రయ్య, గన్నా నాగిరెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రమాదంలో న్యాయవ్యవస్థ



దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చాలా బలహీనపడింది. ప్రజల ప్రాతినిధ్యం అంతకంతకూ నామ మాత్రంగా మారి పోయింది. అధ్యక్ష తరహా పాలనను బీజేపీ కోరుతున్నదంటే అది నియంతృత్వం నెల కొల్పటానికే. దాని రాజకీయ దృక్పథం సమానత్వానికి, సమాన అవకాశాలకు, సామాజిక న్యాయానికి వ్యతిరేకం. అధి కారాన్ని అడ్డం పెట్టుకుని గత పదకొండేం డ్లుగా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తున్నది. అందులో భాగమే ఇటీవల కాలంలో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థపై మోడీ- ఆయన పరివారం దాడి. తమిళనాడు శాసనసభ ఆమోదం పొందిన పది బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవటం సరికాదని, మూడునెల్లలోపు ఏ విషయమైనా తేల్చిచెప్పాలని ఏప్రిల్ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది, ఆ బిల్లులను ఆమో దించింది. 415 పేజీల తీర్పులో సమైక్య స్వభావం గల రాజ్యాంగ వ్యవస్థలో రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్లు గరిష్టంగా మూడు నెలల్లోపు ఆమోదించ టమో లేదా తిప్పి పంపిచడమో చేయాలని, అయితే వెనక్కి పంపితే తగిన కారణాలు కూడా చెప్పాలని పేర్కొంది. అంతే కాక గవర్నర్ల వ్యవహార శైలిపై రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించ వచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. వాస్తవానికి దేశ సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగం సమైక్య స్వభావాన్ని , రాష్ట్రాల హక్కులను పరిరక్షిస్తూ తీర్పు ఇచ్చింది. గవర్నర్ చేసిన తప్పులను సరిచేసింది. గవర్నర్లు రాజ్యాంగ సహకార సమైక్య వ్యవస్థను పరిరక్షిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేయాలి అలాకాకుండా మొదటి నుండి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మగా మారి రాష్ట్రాల్లో వేరే ప్రభుత్వాలు ఉన్నప్పుడు కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా, రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయకుండా అడుగడుగునా అడ్డుకోవడం చేస్తున్నారు.1967 తర్వాత అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు అధికారంలోకి రావడంతో కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, వనరుల మధ్య తరచూ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా 1983 తర్వాత అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడడంతో వివాదాలు మరింత ముదిరాయి. దీంతో కేంద్ర రాష్ట్ర సంబంధాలు పరిశీలించి, మంచి సలహాలు, సమ న్వయం కోసం 1970లో తమిళనాడు ప్రభుత్వం రాజమన్నార్ కమిషన్ వేసింది.1973లో పంజాబ్‌లో అకాలీదళ్ ప్రభుత్వం 1973లో ఆనందపుర సాహెబ్ తీర్మానం చేసింది. ఇందిరాగాంధీ 1983లో సర్కారియా కమిషన్, తర్వాత వాజ్‌పేయి పూంఛ్ కమిషన్లు వేశారు. ఈ కమిషన్లు కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, ఆదాయ వనరుల పంపిణీపై మంచి సలహాలు, సూచనలిచ్చాయి. కానీ ఇవన్నీ బుట్ట దాఖలయ్యాయి. రాష్ట్రాల్లో గవర్నర్ల మితిమీరిన జోక్యం ఎక్కువైంది. రాష్ట్రపతి పాలన విధించే నిబంధన 356 దుర్విని యోగమైంది. ఉమ్మడి ఏపీలో అప్పటి గవర్నర్ రామ్‌లాల్ ప్రజాస్వామికంగా ఎన్నికైన ఎన్టీ రామారావు ప్రభుత్వాన్ని రద్దుచేసి, నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియ మించారు. అలాగే 1994లో కర్నాటకలో బొమ్మరు ప్రభు త్వాన్ని గవర్నర్ సిఫార్సులతో రాష్ట్రపతి పాలన విధించారు.ఈ పరిణామాలను న్యాయస్థానాలు ఆక్షేపించాయి. గవర్నర్లు రాజ్యాంగబద్ధ అధికారాలను అపహస్యం చేయరాదని ,రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలు కాపా డాలని హితవు పలికాయి. ఇక ప్రస్తుత విషయానికొస్తే తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి బిల్లులు అట్టిపెట్టుకోవడంపై కోర్టు తీర్పు వెలువడగానే ఉప రాష్ట్రపతి ధన్కర్ ”న్యాయవ్యవస్థ కంటే చట్టసభలే ఎక్కువ అని, రాష్ట్రపతి నిర్ణయాలను కోర్టులు అక్షేపించటం సరికాదని” సుప్రీం కోర్టు తీర్పుపై ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మునిబంధన 142 ప్రకారం పద్నాలుగు అంశాలతో సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. ఇదంతా కేంద్రంలోని బీజేపీ సర్కార్ కనుసన్నల్లోనే జరిగిందనేది వాస్తవం! మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్య మూలస్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, చివరకు న్యాయ వ్యవస్థను కూడా తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకే సవాల్ విసరటం, సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయాలను ప్రశ్నించడం ముమ్మాటికి సరైనది కాదు. రాష్ట్రపతి ప్రశ్నలపై పరోక్షంగనైనా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవారు స్పందించారు. ”మన ప్రజాస్వామ్య దేశంలో ఏ వ్యవస్థ గొప్పది కాదని భారత రాజ్యాంగం మాత్రమే సర్వోన్నతమైనదని, ప్రజాస్వామ్యంలో కీలక స్తంభాలైన శాసన, కార్యనిర్వాహక ,న్యాయ వ్యవస్థలు మూడు సమానమే”నని అన్నారు. ఈమూడు పరస్పరం గౌరవించు కోవాలని స్పష్టం చేశారు. చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని అయితే అవి రాజ్యాంగ పరిధిలో ఉండాలని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని, రాజ్యాంగమే అత్యున్నతమైనదని తేల్చిచెప్పారు. ఈ విషయం 1973లో కేశవనంద భారతి కేసులో పదమూడు మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం కూడా ఇదే స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కూడా పలు వేది కలపై ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ న్యాయమూర్తుల మాటలు ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం సడలకుండా చేశాయనడంలో సందేహం లేదు. ఇక రాష్ట్రపతి లేవనెత్తిన ప్రశ్నలకు న్యాయమూర్తులు తీర్పులోనే సమాధానమిచ్చారు. 2016లో రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై మూడు నెలల కాల పరిమితి విధిస్తూ హెూం వ్యవ హారాల శాఖ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ( మెమోరాండం) అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి మూడు నెలల్లోగా ఆమోదించాలనే గడువు ప్రకారం తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ తీర్పు భారత రాజ్యాంగాన్ని, సమైక్య స్ఫూర్తిని , రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాపాడిందని, ఇది ఎంతో ఆదర్శవంతమైన తీర్పు అని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ తిరుపతిలో ఇటీవల పాల్గొన్న ఓ కార్యక్రమంలో ప్రశంసించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాదని న్యాయవ్యవస్థ పైనే రాష్ట్రపతి ప్రశ్నలు సంధిస్తున్న పరిస్థితులు నేడు దేశంలో ఉన్నాయని ఆయన బాధపడ్డారు. రూపంలో ఆది నుండి భారతదేశం ప్రజాస్వామికం కానీ, సారంలో నియంతృత్వంగా ఉంది. మరి ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి రాజ్యాంగంపైనే దాడి మొదలు పట్టింది. ఈ పార్టీ మాతృ సంస్థ ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని అంగీకరించదు. సనాతన ధర్మం, మనస్మృతి వీరికి శిరోధార్యం. రాజ్యాంగ ఆశయాలు, విలు వలకు కాషాయ నేతలు కట్టుబడరు. మన రాజ్యాంగ ఆశయాలు, విలువలు ప్రజలకు అందకపోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు.”1950 జనవరి 26 మనం వైరుధ్యాల్లోకి ప్రవేశిస్తున్నాం.రాజకీయాల్లో సమానత్వం కానీ సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానత్వం ఉన్నాయి. ఈ వైరుధ్యాన్ని మనం పరిష్కరించకపోతే అసమానత్వంతో బాధ పడుతున్న ప్రజలు ఈవ్యవస్థలను బద్దలు కొడతారు” అని అన్నారు. ఏమైనా బలమైన సామాజిక ఉద్యమాల ద్వారానే రాజ్యాంగ ఆశయాలు, విలువలు, హక్కులు రక్షించబడతాయి.

# ముందస్తు రుతుపవనాలు మేలేనా?



నైరుతి పవనాలు వేగంగా ప్రవేశించడం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువగానే వర్షపాతం ఉంటుందని, వ్యవసాయ రంగానికి అధిక ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నారు. అయితే వ్యవసాయ దిగుబడులు ఒక్క రుతుపవనాలపైనే కాకుండా అనేక అంశాలపై ఆధారపడి ఉంటున్నాయి. వాతావరణ పోకడలో మార్పులు సుదీర్ఘకాల సవాళ్లకు దారితీయవచ్చు. అయితే ఈ సందర్భంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నెలవారీ బులెటిన్‌లో వెలువడిన పరిశోధన నివేదిక వాతావరణ క్రమ రాహిత్యాలు సాధారణ స్థాయిల నుంచి వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో ఎలా విచలనం కలిగిస్తాయో వెల్లడించింది. వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యంగా కూరగాయల సరఫరాలో ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగే అవకాశం ఉంటుందని నివేదిక అంచనా వేసింది. 2014 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు లభించిన డేటా ఉపయోగించి ఆహార ధరల్లో నిలకడ ఉండదని, ముఖ్యంగా ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ఫలితంగా సరఫరా అస్తవ్యస్తంతో కూరగాయల ధరలు బాగా పెరిగిపోతాయని పేర్కొంది. వర్షపాతం మార్పుల కన్నా ఉష్ణోగ్రతల మార్పులే తీవ్ర ప్రభావం చూపిస్తాయి. వాస్తవ అంచనా ప్రకారం ఒక యూనిట్ ఉష్ణోగ్రత పెరిగితే వెజిటబుల్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) 1.3% వంతున నెలనెలా పెరిగిపోతుంది. అలాగే వర్షపాతంలో ఒక యూనిట్ పెరిగితే సిపిఐ 1.24 శాతం పెరిగిపోతుంది. 2022 నుంచి ఉష్ణోగ్రతల్లో మార్పులు కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఉష్ణోగ్రత విఘాతాలు పంటలు పెరిగే కీలక సమయాల్లో తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులు అంతగా నిల్వ ఉండని ఆహార పంటలపై వ్యతిరేక ప్రభావాన్ని చూపించాయని ఈ ఏడాది ఎకనామిక్ సర్వే కూడా స్పష్టం చేసింది. తృణధాన్యాలు, పప్పుధాన్యాలకు భిన్నంగా కూరగాయల దిగుబడుల కాలం తక్కువగా ఉంటుంది. అకస్మాత్తుగా వాతావరణంలో తేడాలు కనిపిస్తే అత్యంత దుర్బల పరిస్థితిని ఎదుర్కొంటాయి. వడగాడ్పులు పెరిగితే అత్యధిక ఉష్ణోగ్రతలతో పంటలకు నీటి ఒత్తిడి పెరిగి దిగుబడులు తగ్గుతాయి. ఈలోగా అకాల వర్షాలు, వరదలు, కోతకు వచ్చే పంటలకు విపరీత నష్టాన్ని కలిగిస్తాయి. సరఫరా వ్యవస్థకు ఆటంకాలు ఎదురై పంటలకు విపరీత నష్టాలు సంభవిస్తుంటాయి. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌కు సంబంధించి ఆహార ఉప పంటలలో కూరగాయల అధిక ధరలు తక్షణం ద్రవ్యోల్బణం అధికస్థాయిలో పెరిగిపోడానికి దారితీస్తుంది. ఉదాహరణకు ఎల్‌నినో సంవత్సరంగా గుర్తింపబడిన 202324 లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై అస్థిర వర్షపాతం సంభవించింది. దాంతో దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కూరగాయాల దిగుబడి బాగా తగ్గిపోయింది. అత్యంత అవసరాలైన టొమాటో, ఉల్లి, వెల్లుల్లి ధరల్లో అధిక ద్రవ్యోల్బణం కనిపించింది. పండ్ల దిగుబడి బాగా ఉన్నా తోటల ఉత్పత్తులపై ఈ ప్రభావం పడింది. ప్రపంచం మొత్తంమీద కూరగాయలు, పండ్ల ఉత్పత్తిలో భారత్ రెండోస్థానం వహిస్తోంది. గత కొన్నేళ్లుగా ఉద్యానవనాలు, తోటల దిగుబడులు నిదానంగా పెరుగుతున్నాయి. అయితే వాతావరణ మార్పులతో అకస్మాత్తుగా ఉత్పత్తి దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. ఇది చివరకు వినియోగదారులను ఆశాభంగం కలిగించడమే కాక, ముఖ్యంగా చిన్నతరహా, సామాన్య రైతుల ఆదాయం కూడా తగ్గిపోతోంది. అసమాన ప్రకృతి స్వభావం వల్లనే ధరల్లో నిలకడ లేకుండా పోతోంది. పరిస్థితులు సాధారణమైనా ధరలు తగ్గడం లేదు. విచ్ఛిన్నమైన సరఫరా గొలుసులు, పంట తర్వాత అధిక నష్టాలు, కోల్డ్ స్టోరేజి సామర్థ్యం తగినంతగా లేకపోవడం ఈ దుర్బలత్వానికి కారణమని చెప్పవచ్చు. అందువల్ల ఈ సమస్యల పరిష్కారానికి అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే పంట రకాలను స్వీకరించవలసి ఉంది. అలాగే అత్యధిక వేడిని, కరువును తట్టుకునే కూరగాయల రకాలను విస్తరింప చేయాలి. ఈ మేరకు అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్ సహకారం తీసుకోవాలి. తెగుళ్లను తట్టుకునే, వాతావరణ మార్పులను ఎదుర్కొని నిలబడగలిగే అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలపై జాతీయ మిషన్ పరిశోధనలు సాగిస్తోంది. దీనివల్ల ఆహార భద్రత లభిస్తుంది.ఈ జాతీయ మిషన్ కోసం 202526 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించింది. ఈ నేపథ్యంలో ప్రతికూల పరిస్థితులను తట్టుకుని అత్యధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతులు స్వీకరించడం ఎంతో అవసరం. దీంతోపాటు మార్కెట్ అనుసంధానం, రవాణా, నిల్వకు తగిన గిడ్డంగులు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ఇవన్నీ విస్తృతం చేయాలి. అంతర్జాతీయ స్థాయిలో సేద్యంలో ఇజ్రాయెల్, నెదర్లాండ్స్ వంటి దేశాలు అత్యంత ఆధునిక పద్ధతులను అనుసరిస్తున్నాయి. ఈ దేశాలు అనుసరిస్తున్న గ్రీన్‌హౌస్ కూరగాయల సాగును అమలు చేస్తున్నాయి. ఇటువంటి అత్యంత ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. గ్రీన్‌హౌస్ అనేది పండ్లు, కూరగాయలకు రక్షణ కల్పించే గాజు లేదా ప్లాస్టిక్‌తో కూడిన అపారదర్శక బాహ్యకవచం. ఇది మొక్కల పెరుగుదలకు దోహదం చేసే, పర్యావరణ ప్రమాదాలనైనా నియంత్రిం చే రక్షిత ప్రదేశం. క్రిమికీటకాల నుండి, తెగుళ్ల నుండి ఈ గ్రీన్ హౌస్ పద్ధతిలో రక్షణ లభిస్తుంది. అలాగే భారీ వర్షాల నుండి, పెనుగాలుల నుండి కవచంలా గ్రీన్‌హౌస్ సీలింగ్ కాపాడుతుంది. ఇటువంటి ఆధునిక విధానాల వల్ల వాతావరణ ప్రతికూలతలు తేలికవుతాయి. ఏడాది పొడుగునా నికరమైన దిగుబడులు వస్తాయి. చివరకు ధరలు నిలకడగా ఉండి వినియోగదారుల సంక్షేమంతోపాటు రైతుల ఆదాయానికి కూడా భద్రత లభిస్తుంది. వ్యవసాయం లాభసాటిగా సాగాలంటే గ్రీన్‌హౌస్, హైడ్రోపోనిక్, ఆక్వాపోనిక్ వ్యవసాయం వంటి ఆధునిక పద్ధతులను మనదేశంలో అవలంబించడం ఎంతైనా అవసరం.

# జి.ఓ నెం. 3ను పునరుద్ధరించాలి



ఆదివాసీ సమాజాన్ని, ఆదివాసీ అస్తిత్వాన్ని, ఆదివాసీ ఆత్మగౌరవాన్ని అంతం చేసేందుకు ఏజెన్సీలోకి వలసవాదులు, గిరిజనేతరులు క్రమక్రమంగా ఏజెన్సీ హక్కులు, చట్టాలను కాలరాస్తూ అన్ని విధాలుగా కొల్లగొడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు దక్కవలసిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సైతం ఆక్రమిస్తూ ఆదివాసుల నోటి దగ్గర ఉన్న కూడు కూడా లాక్కుంటున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఏజెన్సీ 5వ షెడ్యూల్ భూభాగంలో అడవి బిడ్డల హక్కులను, భూములను, రిజర్వేషన్లను దర్జాగా అనుభవిస్తున్నారు. ఏజెన్సీలో జి.ఒ నెం. 3 సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టును ఆశ్రయించి సామాజిక న్యాయాన్ని సమాధి చేశారు. ఆదివాసులు, అడవి బిడ్డలు నాగరికత సమాజానికి దూరంగా జీవిస్తూ అనుక్షణం దినదిన గండంగా తమ మనుగడ కోసం, అస్తిత్వం కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆనాటి ఆదివాసీల పోరాటాలను చూసి చలించిపోయి ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. 1986 సంవత్సరంలో జి.ఒ నెం. 275ను జారీ చేశారు. ఆదివాసీ, అడవి బిడ్డలకు 100% రిజర్వేషన్ అవకాశాన్ని కల్పిస్తూ మరో 18 జిఒలను కూడా జారీ చేశారు. నేటి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాలు, తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఏజెన్సీ టీచర్లు, విఆర్ఒ, విఆర్ఎ, ఎఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, డిప్యూటీ సర్వేయర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఫారెస్ట్ ఆఫీసర్లు, పోలీస్ శాఖ, ఆశ్రమ పాఠశాల అసిస్టెంట్లు, వంట మనిషి, కమాటీ, వాచ్‌మెన్, స్వీపర్లు వివిధ ఉద్యోగాల్లో సుమారు 50 వేల మంది ఆనాటి ఆదివాసీ నిరుద్యోగ యువత ఉద్యోగాల ద్వారా లబ్ధి పొందారు. 1998వ సంవత్సరంలో జి.ఒ నెం. 275ను కొందరు వలసవాద గిరిజనేతరులు అక్రమంగా చట్టవిరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి రద్దు చేయించారు. 1998లో గిరిజన సంక్షేమ పరిషత్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 275 జిఒను పునరుద్ధరించాలని ఆదివాసీ సమాజం ఉవ్వెత్తున ఉద్యమాలను ఉధృతం చేశారు. ఆ ఉద్యమాలను చూసిన ఆదివాసులపై అభిమానంతో ఆనాటి జిల్లా కలెక్టర్ గిరిధర్ 275 జిఒ స్థానంలో మరో జిఒను రూపొందించాలని గిరిజన సంక్షేమ శాఖకు సిఫార్స్ చేశాడు. కలెక్టర్ సిఫారసులను పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ 275 జిఒ స్థానంలోనే జి.ఒ నెం. 3ను 10-జనవరి- 2000 సంవత్సరం జారీ చేసింది. ఆదివాసీ సమాజంలో ఆదివాసులకు, ఆదివాసులచే విద్యని బోధించడం, నిరుద్యోగాన్ని తొలగించడం ముఖ్యఉద్దేశం. కానీ ఆచరణలో వలసవాదులైన లంబాడీలకే అత్యధిక ఉద్యోగాలు పొందిన చరిత్ర సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. ఫలితంగా ఆదివాసీ సమాజంలో ఉపాధి, ఉద్యోగలు ఇక పగటి కలగానే మారే అవకాశం ఉంది. ఆదివాసులకు 100% ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నప్పటికీ సగం చట్టవిరుద్ధంగా వలస వచ్చిన లంబాడీలు దోచుకున్నారు. ఏమాత్రం ఆదివాసులకు ఉపాధి, ఉద్యోగాలు వచ్చే అవకాశం లేకుండా పోయింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 (2) ప్రకారం వలసవాదులు, గిరిజనేతరులు ఏజెన్సీలో నివసించడానికి అవకాశం లేనప్పుడు అదే ఏజెన్సీలో ఉద్యోగాలు ఎలా చేస్తారో? ఆదివాసులకు ప్రస్తుతం పాలిస్తున్న రాజకీయ పార్టీలు, న్యాయస్థానాలు సమాధానం చెప్పాలి. సుప్రీం కోర్టు సమత జడ్జిమెంట్‌లో ఏజెన్సీలో కూడా ప్రభుత్వాన్ని గిరిజనేతరుడు గానే చూడాలని తీర్పు వెలువరించిన విషయం మర్చిపోయారా..? 2001న జి.ఒ నెం. 3 నీ సమర్థిస్తూ హైకోర్టు ఫుల్ బెంచ్ జడ్జిమెంట్ ఆదివాసులు కనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. హైకోర్టు జడ్జిమెంట్‌ను సుప్రీం కోర్టులో గిరిజనేతరులైన బోడ వెంకటేశ్వర్లు, లీలా ప్రసాదులు సవాల్ చేశారు. 2002 సంవత్సరంలో జరిగిన సుప్రీం కోర్టు వాదనలు గిరిజనేతరులకు స్టే ఇచ్చుటకు నిరాకరించింది. సుప్రీం కోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలాలు చేయడం వల్ల 2000 సంవత్సరం నుండి 2008 వరకు ఏజెన్సీ డీఎస్సీలను యథావిధిగా కొనసాగించారు. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో 9 జిల్లాలలో సుమారు 2000 వేలకుపైగా ఆదివాసులు ఉపాధ్యాయులుగా నియామకాలు పొందారు. అనంతరం వలసవాదులు, గిరిజనేతరులు కుట్రలు కుయుక్తాలతో జి.ఒ నెం. 3 ను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తే సుప్రీం కోర్టు 22 ఏప్రిల్ 2020న రద్దు చేయడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అందనంత దూరంగా అడవులకు పరిమితం చేసింది. నాటి నుంచి నేటి వరకు ఆదివాసీ హక్కుల కోసం.. ఆత్మగౌరవం కోసం ఆదివాసీ ప్రజలు ఆగ్రహంతో అనేక ఉద్యమాలు పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో మా ఊర్లో మా రాజ్యం మా ఉద్యోగాలు మాకే కావాలి అంటూ ఆదివాసీ ఐక్య సంఘాల జెఎసి, ఆదివాసీ ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీల ఆధ్వర్యంలో మన్యంలో మరో పోరాటానికి సిద్ధమయ్యారు. బందులు, రాస్తా రోకోలు, నిరసనలు, రిలే నిరాహార దీక్షలు, రైల్ రోకోలతో ఉద్యమ ఆగ్రహ జ్వాలలు అలుముకున్నాయి. సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని స్థానిక ఆదివాసులకే ఉద్యోగా అవకాశాలు కల్పిస్తామని గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అంతేకాదు సుప్రీం కోర్టు మార్గదర్శకాలను పాటిస్తూనే రద్దు అయిన జి.ఒ నం:3ను పునరుద్ధరించేందుకు చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదివాసీ ఆడబిడ్డ మంత్రి సీతక్క ఆదివాసీ బిడ్డగా చొరవ తీసుకొని తమ ఆదివాసీ బిడ్డల ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అటు ప్రభుత్వం, ఇటు గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి తెలంగాణలో జి.ఒ నెం. 3కు పునర్జీవం పొయ్యాలని ఆదివాసీ నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, ఆదివాసీ సమాజం కోరుకుంటుంది.

ప్రభాత సూర్యుడు
https://www.facebook.com/prabhathasuryudu
నిజం దాగదు.. వార్త ఆగదు · జాతీయ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# పునర్విభజనపై పునరాలోచన

## (విశ్లేషణ)

భారత దేశం అనేక సంస్కృతులు, భాషలు, మతాలు కలిపిన మిశ్రమ దేశం. 'భారత దేశం అంతా ఒక్కటిగా ఉంటుంది' అనే భావన ప్రాచీన కాలం నుంచీ కొనసాగుతున్నది. మన దేశం గొప్పదని, కశ్మీర్ టూ కన్యాకుమారి (ఉత్తరాన్నించి దక్షిణం వరకు) ప్రతి భారతీయుడు ఒక్కటిగా ఉంటారని గర్వంగా చెప్పుకుంటాడు. భరతమాత ముద్దు బిడ్డలమని ప్రతి ఒక్కరూ గౌరవంగా భావిస్తారు. ఇది భారతదేశంలోని అంతర రాష్ట్ర అనుబంధాన్ని, సామరస్యాన్ని చాటుతుంది. కానీ రాజకీయాలు ఈ అందమైన భావనకు ప్రతికూలంగా మారుతున్నాయా? అని చర్చ జరుగుతోంది. భారత్‌లో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య క్రమంగా పెరిగిపోతున్న వివక్ష, రాజకీయ వర్గాల మధ్య అసమానతలు, సామాజిక శక్తి సామరస్యాన్ని భంగం చేయడంలో ఎంతగానో పాత్ర పోషిస్తున్నాయి. 8 దశాబ్దాల స్వాతంత్ర్య పోరాటం తర్వాత, ఎక్కువ మంది ఉత్తరాదివారు ప్రధాని పదవిని ఎప్పటికప్పుడు ఆక్రమించుకున్నారు. కానీ దక్షిణాది ప్రాంతం నుండి మాత్రం పివి నరసింహారావు, దేవెగౌడ వంటి ఇద్దరు ప్రధానులు మాత్రమే వచ్చిన సంగతి మనకు తెలుసు. భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టబోతున్నారు. ఈ ప్రక్రియ 2026లో అమలవుతుంది.ఇందులో పార్లమెంట్ సీట్ల సంఖ్య పెరిగిపోతుంది. అయితే, ఈ సీట్లు పెరిగేటప్పుడు దక్షిణాదికి తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందని మేధావులు, ప్రజాస్వామ్యప్రియులు భావిస్తున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ప్రాతిపదికన చేపట్టబడుతోంది. దీనితో దక్షిణాది రాష్ట్రాలకు కొత్త ఎంపి సీట్లు సాధించడంలో కఠినతరం అవుతుందని చెప్పబడుతోంది.డీలిమిటేషన్ ప్రక్రియలో కొత్త ఎంపి సీట్లు జనాభా ప్రాతిపదికన కేటాయించబడతాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించడంలో ముందంజలో ఉన్నాయి. వీటిలో మౌలిక విధానాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో అధిక మెరుగుదలతో, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎంతో ముందుంది.కానీ, ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ఆధారంగా, దక్షిణాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు లభించకపోవడం, అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలలో సీట్లు పెరిగిపోవడం ప్రతికూలతలను సృష్టిస్తుంది.ప్రస్తుత డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా పార్లమెంట్ సీట్ల కేటాయింపును తిరిగి ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రక్రియను ముందే అంచనా వేసి, రెండు సంవత్సరాల క్రితం బిజెపి పాలకులు పార్లమెంట్ కొత్తభవనం నిర్మాణం ప్రారంభించారు. ఇందులో మొత్తం 888 సీట్ల పరిమాణం తో కొత్త భవనం నిర్మాణం చేపడుతూ పార్టీ తమ రాజకీయ లౌక్యాన్ని ప్రదర్శించడంలో పాల్గొన్నారని భావిస్తున్నారు.ఇది పలు ప్రశ్నల్ని కలిగిస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పార్లమెంట్‌లో మొత్తం 547 సీట్ల స్థానంలో 846 సీట్లు ఉండవచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం జాతీయ రాజకీయ వ్యవస్థలో కాంట్రవర్సీని కలిగిస్తోంది. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు భారీ సంఖ్య లో సీట్లు పొందబోతున్నాయి. ఉదాహరణకు ఉత్తరప్రదేశుకు 80 నుంచి 122 సీట్లు, బీహార్‌కు 40 నుంచి 70 సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల పెరుగుదల చాలా తక్కువగా ఉంటుందని అంచనా.తెలంగాణకు 17 -20, ఆంధ్రప్రదేశుకు 25 -28, తమిళనాడుకు 39- 41, కేరళకు 20- 19 సీట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ పరిణామంలో, ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం పెరిగిపోతుండగా, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగడం మొదలవుతుంది. ఈ పరిస్థితి ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన రాజకీయ శక్తిని పెంచి, దక్షిణాది రాష్ట్రాల శక్తిని బలహీనపరుస్తుంది. ఇది శాశ్వతంగా ఉత్తరాది ఆధిపత్యాన్ని నెలకొల్పే ప్రమాదాన్ని కలిగిస్తోంది. ప్రజాస్వామ్యవాదులు ఈ పరిణామాన్ని అంగీకరించలేకపోతున్నారు. దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు, దీనిని వాయిదా వేసింది. ఆమె భావన ప్రకారం, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. ఇక్కడ జనాభా నియంత్రణకు కీలకమైన నిర్ణయాలు తీసుకున్న కొన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో ముందంజలో ఉండటంతో, ఈ విధానం అమలుచేస్తే వారి గాయాలు మరింత పెరిగిపోతాయని ఆమె అంగీకరించారు. 2001లో ప్రధానిగా ఉన్న అటల్ బిహారి వాజ్‌పేయీ కూడా దీనికి ఇలాగే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన కూడా ఈ డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేసేందుకు ప్రయత్నించారు. ఆయన అభిప్రాయ ప్రకారం, దక్షిణాది రాష్ట్రాలు అనేక రంగాలలో అభివృద్ధిని సాధించడంతో, డీలిమిటేషన్ ప్రక్రియను వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్యాయం చేయకుండా నిర్వహించాల్సిన అవసరం ఉంది. 2026లో జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియ ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయడం అనేది పెద్ద చర్చకు దారితీస్తుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు సీట్లు పెరిగితే వారి రాజకీయశక్తి పెరుగుతుంది. కానీ దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గడంతో వారి ప్రభావం తగ్గిపోతుంది. ప్రజాస్వామ్యవాదులు ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచి, ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే అధిక శక్తి ఇవ్వడం వల్ల రాజకీయ సమతుల్యతకు ముప్పు అని అంటున్నారు. తమిళనాడుకు సీట్లు తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా డీలిమిటేషన్ ద్వారా ఒక్క సీటు కూడా తగ్గబోదని చెప్పారు. కానీ, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడుకు మరింత సీట్లు తగ్గే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోందిడీలిమిటేషన్ ప్రక్రియ ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయిస్తే, ఉత్తరాది ప్రాంతం దక్షిణాది మీద శాశ్వత ఆధిపత్యం ఏర్పడుతుందని ప్రజాస్వామ్యవాదులు హెచ్చరిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల ఓట్లు, సీట్లు పెరిగితే, దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గి, దేశం ఏకపక్షంగా ఒకే పార్టీ ఆధీనంలో ఉండేలా మారవచ్చని విశ్లేషిస్తున్నారు. కొంత మంది బిజెపి హిందీ బెల్ట్‌లో పట్టు పెంచుకుంటుందని కూడా అభిప్రాయపడుతున్నారు. జనాభా ఆధారంగా జరిగిన డీలిమిటేషన్, బిజెపికి లాభం చేకూర్చే అవకాశం కల్పిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయింపుతో బిజెపి ఒకే పార్టీగా ఉత్తరాది రాష్ట్రాల్లో అధిక శక్తిని పొందవచ్చు. దీని వల్ల దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడం సులభమవుతుంది. ఇది భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెద్ద మార్పును సూచిస్తుంది.ఈ డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే, వాటి రాజకీయ శక్తి తగ్గిపోతుంది. దక్షిణాది రాష్ట్రాలు ఈ విషయంలో తీవ్ర పోరాటం చేయాలి, ప్రజల్లో చైతన్యం పెరిగి, సమర్థవంతమైన ప్రతిస్పందన ఇవ్వడం అవసరం. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటానికి కీలకమై ఉంటుంది. భారత దేశంలో రాజకీయాలు, ప్రజాస్వామ్యం, సమతుల్యతపై డీలిమిటేషన్ ప్రక్రియ అనేక ప్రశ్నలను తెస్తోంది. ఈ ప్రక్రియ అమలులోకి వచ్చినప్పుడు దక్షిణాది రాష్ట్రాలు మరింత బలహీనంగా మారే అవకాశం ఉంది. అలాగే ఉత్తరాది రాష్ట్రాలు అధిక శక్తిని పొందవచ్చు. దీనివల్ల భారత దేశంలో ఒక కొత్త రాజకీయ వ్యవస్థ ఏర్పడే అవకాశముంది. డీలిమిటేషన్ ప్రక్రియ భవిష్యత్తులో ఉత్తరాది- దక్షిణాది రాష్ట్రాల మధ్య రాజకీయ సమతుల్యతను భారీగా ప్రభావితం చేసే అవకాశం కలిగినది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాముఖ్యతను తగ్గించే దిశగా పని చేస్తుంది. ఈ పరిణామాల ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉంటుంది. కనుక అవి ఈ అంశంపై తీవ్రం గా ఉద్యమించి, ప్రజలలో చైతన్యాన్ని పెంచుకోవడం అత్యంత అవసరమైంది.

# నల్లమల.. వన్యప్రాణుల ఖిల్లా

ప్రకృతి అందాలకు నిలయం నల్లమల

అభయారణ్యంలో 87కు పైగాపెద్ద పులులు

400 కు పైగా చిరుతలు, దుప్పులు, జింకలు

అరుదైన పక్షిజాతులు, వృక్ష సంపద

వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం






ప్రకృతి అందాలకు నల్లమల అటవీ ప్రాంతం ఆలవాలమైంది. ఎటు చూసినా ఆకాశాన్నంటే చెట్లు, బెబ్బులి గర్జనలు, నెమళ్ల నాట్యాలు, అరుదైన పక్షుల కిలకిలా రావాలు, అటు నుంచి ఇటు పరిగెత్తే జింకలు, సెలయేళ్లు, పర్యాటక ప్రదేశాలకు నల్లమల అటవీ ప్రాంతం నెలవుగా మారింది. ప్రతి ఏడాది మార్చి 3న ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. ప్రజలకు వణ్యప్రాణుల సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తారు.

మార్కాపురం: నల్లమల అటవీ ప్రాంతం ప్రకాశం, గుంటూరు, కర్నూలు జిల్లాల పరిధిలో సుమారు 6.50 లక్షల హెక్టార్లలో విస్తరించి ఉంది. ఈ అటవీ ప్రాంతంలో 87కు పైగా రాయల్ బెంగాల్ టైగర్లు,




సుమారు 400 కు పైగా చిరుతలు తిరుగుతున్నాయి. వీటితోపాటు వందల సంఖ్యలో దుప్పులు, జింకలు, నీల్‌గాయ్‌లు, ఎలుగుబంట్లు ఉన్నాయి. వీటితోపాటు ఆకాశంలో 4 నుంచి 5 కిలోమీటర్ల ఎత్తులో తిరుగుతూ క్షణాల్లో భూమిమీద తిరిగే వన్యప్రాణులను తినే అరుదైన క్రస్టడ్ హక్ ఈగల్ (నల్లపాముల గద్ద), షార్టు టోడోస్ స్నేక్‌ఈగల్, హనీబజర్, క్రస్టడ్ సర్పెంట్ ఈగల్‌లు సంచరిస్తున్నాయి. ఇక రష్యా నుంచి 8 వేల కిలోమీటర్లు ప్రయాణించి నల్లమలకు వచ్చే మాన్‌టెగ్యూష్ హారియర్, పాలిడ్ హ్యారియర్ తదితర పక్షులకు కూడా నల్లమల ప్రాంతం నివాసంగా మారింది. మార్కాపురానికి చుట్టుపక్కల నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న పెద్దదోర్నాల, పుల్లలచెరువు, యర్రగొండపాలెం, పెద్దారవీడు, అర్ధవీడు, గిద్దలూరు తదితర మండలాల్లో అటవీ సమీప గ్రామాలున్నాయి. పెద్దదోర్నాల మండలంలోని నల్లగుంట్ల, వై చర్లోపల్లి, తుమ్మలబైలు, శ్రీశైల శిఖరం, బొమ్మలాపురం, ఘాట్‌రోడ్డు, అర్ధవీడు మండలంలోని వెలగలపాయ, మాగుటూరు తాండ, గన్నెపల్లి, లక్ష్మీపురం, దొనకొండ, మార్కాపురం మండలం గొట్టిపడియ, పెద్దారవీడు మండలం గుండంచర్ల తదితర గ్రామాల సమీపాల్లోకి వన్యప్రాణులు తరచుగా వస్తుంటాయి. ముఖ్యంగా పెద్దపులులు, చిరుతలు, ఎలుగుబంట్లు, జింకలు, నెమళ్లు సంచరిస్తున్నాయి. అటవీశాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నారు. పెద్దపులులు, చిరుతలకు అడవిలోనే నీటి సమస్య లేకుండా సోలార్ సాసర్‌పిట్‌లు ఏర్పాటుచేసి అధికారులు నీటి సమస్య తీర్చారు. నల్లమల పరిధి పెరిగిపోతోంది. గతంలో ఏపీలోని ప్రకాశం, గుంటూరు, కర్నూల్, తెలంగాణలోని మహబూబ్‌నగర్, నల్గొండ తదితర జిల్లాలతో అనుసంధానంగా ఉండగా ఇప్పుడు శేషాచలం అడవులను కలుపుతూ ఎన్‌ఎస్‌టీఆర్ (నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ్ ఫారెస్టు), శేషాచలం అడవులను కలిపి టైగర్ కారిడార్ ఏర్పాటైంది. నల్లమల అడవిలోని పెద్దపులులు కడప మీదుగా వనిపెంట, ఒంటిమిట్ట తదితర ప్రాంతాల్లో ఉన్న శేషచలం అడవుల్లో కూడా సంచరిస్తున్నాయి. దీంతో నల్లమల పరిధి 8 వేల చదరపు కిలోమీటర్ల నుంచి 16 వేల చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సుమారు 1000 మంది సిబ్బందిని, 85 బేస్ క్యాంపులను ఏర్పాటు చేశారు. పులుల సంరక్షణకు తీసుకునే చర్యల వలన పులుల సంఖ్య పెరగడం విశేషం.



### ఆకట్టుకుంటున్న జంగిల్ సఫారీ..

దోర్నాల నుంచి శ్రీశైలం మధ్య అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జంగిల్ సఫారీని చూడొచ్చు. అటవీశాఖాధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో నల్లమల అటవీ ప్రాంతంలో సుమారు 25 కిలోమీటర్ల వరకూ ప్రయాణించవచ్చు. జింకలు, నెమళ్లు, పలురకాల పక్షిజాతులు కనిపిస్తాయి. ఇందులో పులికుంట వద్ద వ్యూ పాయింట్ వద్ద కాసేపు వాహనాన్ని ఆపుతారు. పెద్దపులులు, చిరుతలు ఇక్కడికి తరచుగా వచ్చి నీళ్లు తాగుతాయి. ఇక కొండ చిలువలు, పెద్ద ఖపెద్ద చెట్లకు చుట్టుకుని కనిపిస్తాయి.



### జంగిల్ సఫారీ అద్భుతం

నల్లమల అటవీ ప్రాంతంలో దోర్నాల నుంచి శ్రీశైలం మధ్యలో అటవీశాఖ వారు ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీ చాలా అద్భుతం. విజ్ఞానంతోపాటు వినోదాన్ని కూడా అందిస్తుంది. ప్రతి ఒక్కరూ సెలవు రోజుల్లో పిల్లలను తీసుకుని జంగిల్ సఫారీకి వెళితే అన్నీ రకాల వన్యప్రాణులను మనం చూడవచ్చు.

# సవాళ్ల మధ్య సాగేనా అభివృద్ధి?

**(లోకల్ గైడ్):** భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్లు పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్ప ర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి.

నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపేందుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం 2025- 26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 3,22,359 కోట్ల బడ్జెట్ భారీగా కనిపిస్తున్నా అమలుకు అవసరమైన వనరుల కొరత వెన్నాడుతోంది. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల హామీల అమలుకుప్రాధాన్యమిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో చెప్పినా రాష్ట్ర సొంత ఆదాయం అంతంత మాత్రంగానే ఉన్నందున, నిధుల సమీకరణకు చేసే ప్రయత్నాలు సఫలం కాకపోతే బాహుబలి బడ్జెట్ పూర్తిగా అమలు కావడం సందేహాస్పదమే. అప్పులు, వడ్డీలకే రూ. 60 వేల కోట్లు చెల్లించవలసి ఉంటుంది. కార్పొరేషన్ల రుణాలు అదనం. నరేంద్ర మోడీ నాయకత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) ప్రభుత్వంకూడా గత 11 ఏళ్ళ ఏలుబడిలో ఎడాపెడా రుణాలు దూసి తెచ్చి అప్పుల భారతాన్ని మిగిల్చింది.

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అదే బాటలో నడుస్తూ అప్పులపై ఆధారపడిన భారీ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ ప్రతిపాదనలు అమలు చేయాలంటే లక్ష కోట్లకు పైగా రుణాలు తీసుకోక తప్పదని అంచనా. ఆర్థిక మంత్రి ఈ అంశాన్ని చెప్పకనే చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి సాగించిన విధ్వంసం నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించడం, పునర్నిర్మాణం కూటమికి కత్తిమీద సామేనని భావిస్తున్నారు. స్వర్ణాంధ్ర - 2047 దార్శనిక పత్రంలో పేర్కొన్న లక్ష్యాల సాధనకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ పునాది వంటిదే. 95 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు నిలిపివేయడం వల్ల రూ. 40 వేల కోట్లు కోల్పోవలసి వచ్చింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు దీటుగా నిధులు కేటాయించకపోవడం, కేంద్ర నిధులను మళ్లించడం వల్ల నవ్యాంధ్రకు రావలసిన లబ్ధి చేకూరలేదు. మూలధన చెల్లింపులు రూ. 24,430 కోట్లు కాగా, మూలధన వసూళ్లు రూ. 1,04,382 కోట్లు. కాగా రెవెన్యూ వసూళ్లు రూ. 2,17,976 కోట్లు, చెల్లింపులు రూ. 2,51,162 కోట్లు. ద్రవ్యలోటు రూ. 79,926 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు. ఈ అంతరం ఆందోళన కలిగించేదే.

ఇప్పటికే భారీ రుణభారంతో తల్లడిల్లుతున్న ఆంధ్రప్రదేశ్‌కు కొత్త అప్పులు తేవడం మరింత భారమే. అయినా రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవడానికి పోటాపోటీగా అలవిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ హామీలను అమలు చేసి తీరవలసిందే. మార్కెట్ నుండి, ఆర్థిక సంస్థల నుండి భారీగా అప్పులు చేయక తప్పదు. ప్రతిపాదిత రూ. 40,635 కోట్ల మూలధన వ్యయం నిధుల కొరత దృష్ట్యా ఏ మేరకు సాధ్యమో వేచిచూడాల్సిందే. రాష్ట్రానికి కీలకమైన సేద్యపు రంగాన్ని రూ. 48,341 కోట్ల బడ్జెట్‌తో మెరుగుపరచాలని ప్రతిపాదించారు. జగన్ ప్రభుత్వం పట్టించుకోని బిందు, తుంపర సేద్యానికి కూటమి ప్రభుత్వం




మళ్ళీ సబ్సిడీలను పునరుద్ధరించడం పూలు, పండ్ల తోటలు, ఇతర ఉద్యాన పంటల అధికోత్పత్తికి, పండ్ల ఎగుమతులకు తోడ్పడగలదు. ఇటీవల అనంతపురం నుండి ప్రత్యేక రైలులో విదేశాలకు ముంబై ద్వారా అరటిపండ్లు ఎగుమతి చేశారు. సరైన అరటి మొక్కలు రాష్ట్రంలోనే రైతులకు సరఫరా చేస్తే పండ్ల ఉత్పత్తిని పెంచి ఎగుమతుల ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జనకు తోడ్పడగలరు.

కొన్ని హైదారాబాద్ కంపెనీలు వైరస్ సోకిన అరటి పిలకలను సరఫరా చేయడం వల్ల అరటి గెలలు కోతకు ముందే నేలకూలి రైతులు లక్షల్లో నష్టపోయారు. నకిలీ రోగగ్రస్థ మొక్కల కంపెనీలపై ఉద్యాన, వ్యవసాయ అధికారులు తగు నిఘా వుంచి అన్నదాతలను నష్టాల బారినుండి కాపాడాలి. బడ్జెట్‌లో బిసిల సంక్షేమానికి రూ. 33,260 కోట్లు, వైద్య ఆరోగ్యశాఖలకు రూ. 19,265 కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ. 10,909 కోట్లు, రవాణా శాఖకు రూ. 8,785 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖలకు రూ. 13,862 కోట్లు, ఇంధన శాఖకు రూ. 13,600 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 31,806 కోట్లు కేటాయించారు. ఇదంతా అంకెల గారడీ అని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సంపద సృష్టించి అభివృద్ధి ఫలాలను పేదలకు అందించి రాష్ట్ర స్థూలఉత్పత్తి (జిఎస్‌డిపి)ని 2047 నాటికి రూ. 2.4 లక్షల కోట్లకు పెంచాలనే బృహత్ లక్ష్యం అమలుకు ఎన్నో అవరోధాలున్నాయి.

ఇందుకు కేంద్రం, వివిధ సంస్థలు, అంతర్జాతీయ సహాయ సహకారాలతో నవ్యాంధ్రలో సేద్యం, పరిశ్రమలు, ఐటి, ఫార్మా, సేవా, శాస్త్ర, విజ్ఞాన సాంకేతిక రంగాలను ఉత్తేజితం చేసి, పారిశ్రామికీకరణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పనను మెరుగు పరచాలి. భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్లు పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్పర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి.

భారత ప్రభుత్వం ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ అనే ఉదాత్త కార్యక్రమం ప్రారంభించింది. దేశానికి స్వాతం త్ర్యం వచ్చి 78 ఏళ్ళైనా ఇప్పటికీ రక్షిత మంచినీరు సరఫరా లేని గ్రామాలెన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. జలజీవన్‌కు బడ్జెట్‌లో రూ. 2800 కోట్లు కేటాయించి మారుమూల ప్రాంతాలకు సైతం నీరందించాలనే ఆర్థిక మంత్రి కేశవ్ ప్రయత్నం హర్షణీయం. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ. 6 వేల కోట్లు కేటాయించడం సరైందే. కేంద్ర ప్రభుత్వం పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినందున వచ్చే మూడేళ్ళలో పూర్తి చేసి గరిష్ఠ ప్రయోజనాన్ని ప్రజలకు అందించాలి. నిర్వాసితులకు సహాయ పునరావాసానికికేంద్రం నుండి గరిష్ఠంగా నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి కృషి చేయాలి. వెనుకబడిన కరవు ప్రాంతాలలో నీటి పారుదల ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రతి ఇంటిలో బడికి వెళ్ళే ప్రతి బాలబాలికలకు తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేలు ఇవ్వడానికి బడ్జెట్‌లో రూ. 9,407 కోట్లు, ఆరుగాలం కష్టించి పని చేసే రైతన్నలకు అన్నదాతా సుఖీభవ పథకం క్రింద ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 14 వేలు ఇవ్వడానికి బడ్జెట్‌లో రూ. 9407 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగినదే.

నేటి బాలలే రేపటి పౌరులు గనుక సంపూర్ణ అక్షరాస్యత సాధనకు తల్లికి వందనం ఎంతో మేలు చేస్తుంది. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్‌లు, ఇతర సాంకేతిక సంస్థలను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా నవీకరించి, కృత్రిమ మేధ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తే ప్రపంచంలో వారు ఎక్కడైనా రాణించి దేశ ప్రతిష్ట పెంచుతూ స్వయం ఉపాధి పొందగలరు. మన పల్లె సీమల్లో ప్రజల ఆదాయాలు పెరగాలంటే పాడి పశువులు, కోళ్లు, గొర్రెలు, చేపల పెంపకాన్ని ప్రోత్సహించి ఉపాధికి తోడ్పడాలి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామీణ రోడ్ల నిర్మాణం వంటి కేంద్ర పథకాలను గరిష్టంగా ఉపయోగించుకోవాలి. కేంద్రం నుండి పంచాయతీరాజ్ నిధులను రాబట్టి గ్రామసీమల రూపురేఖలు మార్చడానికి ఉపముఖ్యమంత్రి కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ నిధులను రాబట్టాలి.

రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, నదులు, కాలువలు, యేరుల ఆక్రమణలు తొలగించి వాటిని పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాలను ప్రజా భాగస్వామ్యంతో చేపట్టాలి. రాష్ట్రంలో జాతీయ రహదార్ల అభివృద్ధికి కేంద్రం సానుకూలంగానే ఉన్నందున వాటి సత్వర పూర్తికి, కొత్త రైలు మార్గాల ద్వారా వివిధ ప్రాంతాలను చేరువచేయాలి. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వానికి చంద్రబాబు సారథ్యంలోని తెలుగుదేశం ప్రాణవాయువు అందిస్తున్నందున అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి పేదలకు అందించాలి. ప్రజాసేవ అంటే డబ్బు వెదజల్లి గెలిచి మళ్ళీ ప్రజల నుండి ప్రతీ పనికి కమిషన్‌లు గుంజే దోపిడీకి స్వస్తి చెప్పి ప్రజలకు మేలు చేసే పనులపై ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించి రాజకీయమంటే సేవచేసే పవిత్ర కర్తవ్యమనే భావనను పెంపొందిస్తే వారిపై గౌరవం పెరుగుతుంది. బడ్జెట్ అమలుపై ప్రజాప్రతినిధులు నిమగ్నమైతేనే సార్థకత.

## కార్మికులందరూ మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడాలి

- కమిషనర్ రవీందర్ రెడ్డి
- ఒక పూట పని కల్పించాలని మున్సిపల్ కార్మికుల వినతి
- కమిషనర్ సానుకూల స్పందనతో మున్సిపల్ కార్మికుల హర్షం



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు: పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి సానుకూల స్పందనతో మున్సిపల్ కార్మికులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఆనందంతో ఉబ్బి తబ్బిబయ్యారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి మున్సిపల్ కార్మికులందరూ రెండు పూటల పనిచేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏర్పుల నరసింహ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్మికులందరూ ఉదయం 5:00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఒకపూట పని కల్పించాలని కోరుతూ కమిషనర్ రవీందర్ రెడ్డిని విన్నవించుకున్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఎప్పుడు పని చేసిన కార్మికులందరూ పనిచేసేది 8 గంటలే కదా అంటూ.. కార్మికుల ఇబ్బందులను, డిమాండ్, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఒక పూట పనికి కమిషనర్ రవీందర్ రెడ్డి అంగీకరించారు. దీంతో కార్మికులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ రెడ్డి ని శాలువాతో సన్మానించి ఆనందాన్ని పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్మికులందరికీ ఒకపూట పని అవకాశాన్ని కల్పించినా.. అత్యవసర పరిస్థితులలో విధులకు రావాల్సి ఉంటుందని, ప్రతి ఒక్క మున్సిపల్ కార్మికుడు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

### బండ రావిరాల మైనింగ్ బాధితులకు

## నష్టపరిహారం అందించాలని వినతి



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని బండ రావిరాల గ్రామం సర్వేనెంబర్ 268 లో మైనింగ్లో భూములు కోల్పోయిన 50 మంది నిరుపేద దళిత రైతులకు నష్టపరిహారాన్ని మంజూరు చేయాలని కోరుతూ.. బండ రావిరాల మాజీ సర్పంచ్ కవాడిపల్లి శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్ లు నష్టపోయిన రైతులతో కలిసి మండల తహసిల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సుదర్శన్ రెడ్డి స్పందిస్తూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా నష్టపరిహారాన్ని ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రావి నారాయణరెడ్డి 118 వ జయంతి వేడుకలు




అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు లోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్-3 లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 118 జయంతి వేడుకలను సిపిఐ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండలం సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి, యాదిరెడ్డిలు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో పేదల కోసం వేల ఎకరాల భూములను దానం చేసి, జీవితాంతం బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహాయోధుడు కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి అని, సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్,వట్టి నవనీత, భూ పోరాట నాయకులు సైదులు ముదిరాజ్, వీరేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి చట్టం 2025లో భాగంగా నిర్వహిస్తున్న రైతు సదస్సు కార్యక్రమాల్ని అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి బండ రావిరాల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్ అధికారి అనంత రెడ్డి, మండల తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి లకు వినతి పత్రాన్ని అందజేస్తున్న స్థానిక రైతు.

### ప్రభాత సూర్యుడు - అబ్దుల్లాపూర్ మెట్

## ట్రంప్‌కు షాకిచ్చిన ఇరాన్



దుబాయ్: అణు కార్యక్రమంపై అమెరికాతో నేరుగా చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఇరాన్ సుప్రీం నేత ఖొమైనీకి రాసిన లేఖపై ఈ మేరకు అధికారికంగా స్పందించింది. అమెరికాతో చర్చల నుంచి తప్పించుకోవడం లేదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. అలాగే, ట్రంప్ బాంబు దాడులు చేస్తామన్న హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ క్షిపణులు ప్రయోగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా మసూద్..'ఎన్నో వాగ్దానాలను అమెరికా కాలరాసింది. దీనిపైనే మాకు భేదాభిప్రాయాలున్నాయి. ముందుగా ఆ దేశం మాకు నమ్మకం కలిగించాలి' అని పేర్కొన్నారు. దీనిద్వారా పరోక్ష చర్చలు మాత్రమే సాధ్యమని చెప్పారు. పెజెష్కియాన్ స్పందనపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించింది. 'అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయంలో చాలా స్పష్టతతో ఉన్నారు. ముందుగా ఆయన చర్చలకు దారి తెరిచారు. కాదన్న పక్షంలో ఇరాన్ అణు కార్యక్రమమే లక్ష్యంగా సైనిక చర్య చేపట్టే ప్రమాదం ఉంది' అంటూ వ్యాఖ్యానించింది. మరోవైపు.. ఇరాన్‌ను అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ అణు ఒప్పందాన్ని కుదుర్చుకోని పక్షంలో.. ఆ దేశంపై బాంబు దాడులకూ వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ క్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. 'ఒకవేళ అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు టెహ్రాన్ నిరాకరిస్తే.. బాంబు దాడులు తప్పవు. ఆ దేశం మునుపెన్నడూ ఎరుగని రీతిలో ఇవి జరుగుతాయి. అదేవిధంగా మరో విడత ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది' స్పష్టం చేశారు. ఇక, ట్రంప్ మొదటి హయాంలో ఇరాన్‌తో సంబంధాలు అంతంత మాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి అనేక ఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు. 'ఇరాన్‌తో ఒప్పందానికే ప్రాధాన్యం ఇస్తా. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయాలనుకోవడం లేదు. చర్చలకు వస్తారని ఆశిస్తున్నా. అలా చేయడమే వారికి ప్రయోజనకరం' అని తెలిపారు.

## రష్యా, ఫ్రాన్స్, జర్మనీ బెస్ట్

### భారత విద్యార్థుల్లో నయా ట్రెండ్

### తక్కువ ట్యూషన్ ఫీజులు, సరళతర వీసా నిబంధనలు

### నాణ్యమైన విద్య, స్కాలర్‌షిప్స్, చక్కటి కెరీర్ అవకాశాలు

### అమెరికా, బ్రిటన్, కెనడాలలో తడిసిమోపెడవుతున్న జీవన వ్యయం

### దీనికి తోడు ఉద్యోగ అనిశ్చితి

### దీనితో ఆ దేశాలకు తగ్గుతున్న దేశ యువత



ఐదు దశాబ్దాలుగా భారతీయ విద్యార్థులు ఉన్నత విద్య కోసం అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే ఇటీవల యువత ధోరణి మారుతోంది. ఇప్పుడు వారి దృష్టి రష్యా, ఫ్రాన్స్, జర్మనీ అలాగే న్యూజిలాండ్ వంటి దేశాలకు మళ్లుతోంది. తమ చక్కటి భవిష్యత్ కోసం ఈ దేశాలను ఎంపిక చేసుకుంటున్నవారి సంఖ్య పెరుగుతోంది. వీసా విధానాలు, వ్యయాలు, ఉద్యోగ అవకాశాలు వంటివి ఇందుకు కారణం. భారతీయ విద్యార్థులు కొత్త విదేశీ విద్యా గమ్యస్థానాలను ఎందుకు ఎంచుకుంటున్నారు... ఈ దేశాలు అందించే ప్రయోజనాలు ఏమిటి అన్న విషయాలు ఆసక్తి కలిగిస్తున్నాయి.

### యూఎస్,యూకేల్లో కఠిన విధానాలు

అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఇప్పుడు విద్యార్థుల ఆకర్షణ క్రమంగా కోల్పోతుండడానికి ఆయా దేశాలు అనుసరిస్తున్న కఠిన వీసా విధానాలు, అధిక ఫీజులు, విద్యను అభ్యసించిన తర్వాత ఉపాధి అవకాశాలు పరిమితం కావడం వంటి పలు అంశాలు కారణంగా ఉన్నాయి. అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ రెండవ సారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ దేశంలో విద్య, ఉపాధి అవకాశాలు పొందుదామనుకున్నవారి సంఖ్య గణనీయంగా పడిపోతున్న విషయం జగద్విదితమే. ఇక కెనడాకు విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్లు తగ్గడానికి దౌత్యపరమైన ఉద్రిక్తతలు ప్రధాన కారణం.

### ఇప్పటికీ అగ్ర దేశాలే.. కానీ..

అయితే రష్యా, జర్మనీ, ఫ్రాన్స్, న్యూజిలాండ్ వంటి దేశాలు బలమైన ప్రత్యామ్నాయాలుగా ఎదుగుతున్నాయి తప్ప కెనడా, అమెరికా, బ్రిటన్‌లను అవి అధిగమించేశాయని భావించడం సరికాదు. గత మూడు సంవత్సరాల్లో (2022%-%2024) భారీ సంఖ్యలో భారతీయ విద్యార్థులు విదేశాలలో చదివేందుకు ఎంపిక చేసుకున్న దేశాల జాబితాలో అగ్ర స్థానంలో కెనడా, అమెరికా, బ్రిటన్‌లున్నాయి. అయితే ఈ దేశాలకు వెళ్లే భారతీయుల సంఖ్యలో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఇదే సమయంలో రష్యా, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే వారి సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి.

### రష్యా, జర్మనీ, ఫ్రాన్స్ ఎందుకు?

రష్యా: రష్యా విశ్వవిద్యాలయాలు పాశ్చాత్య దేశాలతో పోల్చితే తక్కువ ట్యూషన్ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. ముఖ్యంగా వైద్య విద్య విషయంలో రష్యా తన ప్రత్యేకతను చాటుతోంది. అమెరికా, బ్రిటన్‌లలో పోల్చితే రష్యాలో ప్రవేశ ప్రక్రియ సైతం సరళంగా ఉంటోంది. అలాగే ప్రవేశ పరీక్షల సంఖ్య కూడా తక్కువ. ఇక ఆయా దేశాలతో పోల్చితే రష్యాలో జీవన వ్యయాలూ చాలా తక్కువగా ఉంటున్నాయి.

జర్మనీ: ఉచిత లేదా తక్కువ ఖర్చుతో విద్యావకాశాలు జర్మనీ ప్రత్యేకత. దీనితోపాటు జర్మనీ సమృద్ధిగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. 4.92 ట్రిలియన్ డాలర్లతో దేశం ప్రపంచంలో అమెరికా, చైనాల తర్వాత మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అంతర్జాతీయ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది. జర్మన్ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా విద్యా ప్రమాణాలకు ప్రసిద్ధి.

ఫ్రాన్స్: అమెరికా, బ్రిటన్‌లతో పోల్చితే ఫ్రాన్స్ తక్కువ ఖర్చుతో విద్యను అందిస్తోంది. పెద్ద సంఖ్యలో ఫ్రెంచ్ విశ్వవిద్యాలయాలు ఇప్పుడు ఇంగ్లీషులో కూడా కోర్సులను అందిస్తున్నాయి. దీంతో భారతీయ విద్యార్థులకు అక్కడ చదవడం సులభమవుతోంది. పట్టభద్రులయ్యాక అంతర్జాతీయ విద్యార్థులు ఫ్రాన్స్‌లో ఉండి పనిచేసేందుకు అవకాశం ఉంది.

న్యూజిలాండ్: ఈ దేశం భారత్ విద్యార్థులకు ప్రాచుర్యం పొందిన మరో దేశంగా మారింది. అనుకూలమైన వీసా నియమాలు, పనిచేయడానికి సులభమైన అవకాశాలు దీనికి ఒక కారణంకాగా, దేశంలోని విశ్వవిద్యాలయాలు మంచి విద్య, పరిశోధన అవకాశాలను అందిస్తున్నాయి. వీటన్నింటికీ మించి న్యూజిలాండ్ ప్రపంచంలోని అత్యంత సురక్షిత దేశాల్లో ఒకటిగా గుర్తింపు పొందడం గమనార్హం. ఆయా అంశాలు ఈ దేశాన్ని విద్యార్థులకు గమ్యస్థానంగా మారుస్తున్నాయి.

పోలాండ్, ఇటలీ, స్వీడన్ : పోలాండ్ తక్కువ వ్యయంతో విద్యా అవకాశాలు అందిస్తోంది. ఇటలీ విషయానికి వస్తే స్కాలర్‌షిప్‌లు ఇస్తూ ట్యూషన్ ఫీజుల వెసులుబాటును కల్పిస్తోంది. ఇక స్వీడన్‌లో ఇంగ్లీషులో బోధించే అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలూ లభిస్తున్నాయి.

## రాబడిపై పన్ను సున్నా...

### అందుబాటులో పలు రకాల ట్యాక్స్ ఫ్రీ బాండ్లు

### అధిక ఆదాయ వర్గాలకు ఎంతో ఆకర్షణీయం

### ప్రభుత్వరంగ సంస్థల జారీ

### అత్యుత్తమ రేటింగ్‌లు

### డిఫాల్ట్ దాదాపుగా ఉండదు

### పెట్టుబడుల్లో వైవిధ్యానికీ మెరుగైన ఎంపికే

### ఏడాదికోసారి రాబడి చెల్లింపులు

కొత్త బడ్జెట్‌లో ఆదాయపన్ను మినహాయింపు రాయితీలను గణనీయంగా పెంచడంతో మధ్యతరగతికి పెద్ద ఊరట లభించింది. వేతన జీవులకు స్టాండర్డ్ డిడక్షన్‌తో కలుపుకుని రూ.12.75 లక్షలు, ఇతరులకు రూ.12 లక్షల ఆదాయం ఉన్నా కానీ కొత్త విధానంలో రూపాయి పన్ను లేకుండా చేశారు ఆర్థిక మంత్రి. ఇప్పటికీ అధిక ఆదాయ పరిధిలో ఉండి, పన్ను ఆదా పెట్టుబడుల కోసం అన్వేషించే వారికి మెరుగైన మార్గం ఒకటి ఉంది. పన్ను ఆదా చేసే ట్యాక్స్ ఫ్రీ బాండ్లను ఎంపిక చేసుకోవడమే. వీటి నుంచి వచ్చే రాబడిపై ఎలాంటి పన్ను చెల్లించక్కర్లేదు. ఇందులో ఉండే ప్రయోజనాలు, ఎలా ఇన్వెస్ట్ చేయాలి? తదితర వివరాలతో కూడిన కథనమే ఇది... బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీలు), చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడులపై వచ్చే రాబడికి ఎలాంటి పన్ను ఆదా ప్రయోజనం లేదు. దీంతో రూ.12 లక్షలకు పైన ఆదాయం ఉన్న వారికి పన్ను ప్రయోజనం పరంగా ఇలాంటివి మెరుగైన సాధనాలు కాబోవు. ఎందుకంటే వీటిపై వచ్చే రాబడి పన్ను చెల్లింపుదారు వార్షిక ఆదాయానికి కలుస్తుంది. దాంతో చెల్లించాల్సిన పన్ను భారం పెరిగిపోతుంది. ఫలితంగా నికర ఆదాయం రూ.12.75 లక్షలకు మించిపోవచ్చు. దీనివల్ల పన్ను ఆదా రాయితీని కోల్పోవాల్సి వస్తుంది. కనుక అధిక ఆదాయం పరిధిలో ఉన్న వారికి అందుబాటులో ఉన్న మెరుగైన సాధనం ట్యాక్స్ ఫ్రీ బాండ్లే. ఎందుకంటే ఈ బాండ్లపై వచ్చే రాబడి ఇన్వెస్టర్ వార్షిక ఆదాయానికి కలవదు. దీంతో ఈ మేరకు ప్రయోజనం పొందొచ్చు. ముఖ్యంగా రూ.12 లక్షల స్థాయిలో ఆదాయం కలిగిన వృద్ధులు (సీనియర్ సిటిజన్లు/60 ఏళ్లు నిండిన వారు) తమ రిటైర్మెంట్ నిధిలో కొంత మొత్తాన్ని ఈ ట్యాక్స్ ఫ్రీ బాండ్లలో ఇన్వెస్ట్ చేసుకోవడం మెరుగైన నిర్ణయమే అవుతుంది. తద్వారా వారి పన్ను వర్తించే ఆదాయం రూ.12 లక్షలకు మించకుండా చూసుకోవచ్చు.

### పలు సంస్థల నుంచి బాండ్లు..

గతంలో పలు ప్రభుత్వరంగ సంస్థలు జారీ చేసిన ట్యాక్స్ ఫ్రీ బాండ్లు ప్రస్తుతం బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో క్యాష్ విభాగంలో ట్రేడ్ అవుతున్నాయి. వీటిల్లో కొన్నింటిలో మెరుగైన లిక్విడిటీ (కొనుగోళ్లు, అమ్మకాల పరిమాణం)ని గమనించొచ్చు. ఇంకా 11 ఏళ్ల కాల వ్యవధితో బాండ్లు లభిస్తున్నాయి. ప్రస్తుతం వీటిల్లో పన్ను రహిత రాబడి రేట్లు 5.5%-%5.9 శాతం మధ్య ఉన్నాయి. పెట్టుబడికి రక్షణ, అదే సమయంలో స్థిరమైన ఆదాయం కోరుకునే వారికి ఇవి మెరుగైన ఆప్షన్ అని విశ్లేషకులు చెబుతున్నారు. 2012 నుంచి 2016 మధ్య కాలంలో 14 ప్రభుత్వరంగ ఇన్‌ఫ్రా ఫైనాన్స్ కంపెనీలు (ఎన్‌హెచ్‌ఏఐ, ఐఆర్‌ఎఫ్‌సీ, పీఎఫ్‌సీ తదితర) సెక్యూర్డ్ (రక్షణతో కూడిన) ట్యాక్స్ ఫ్రీ బాండ్లను జారీ చేశాయి. వీటి కాల వ్యవధి 10, 15, 20 ఏళ్ల చొప్పున ఉంది. ఈ బాండ్లలో పెట్టుబడులపై రాబడి చెల్లింపులు ఏడాదికోసారి చేస్తారు. వీటికి అధిక భద్రతను సూచించే 'ఏఏఏ' రేటింగ్‌ను క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు ఇచ్చాయి. గతంలో జారీ చేసిన అన్ని ట్యాక్స్ ఫ్రీ బాండ్ల సిరీస్‌లు బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈల్లో లిస్ట్ అయి ఉన్నాయి. ఇప్పటి వరకు 193 ఇష్యూలు రాగా, అందులో 57 బాండ్ల మెచ్యూరిటీ (కాలవ్యవధి) ముగిసిపోయింది. మిగిలిన ట్యాక్స్ ఫ్రీ బాండ్లు ప్రస్తుతం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో ట్రేడ్ అవుతున్నాయి. వీటి మెచ్యూరిటీ సగటున 11 ఏళ్ల వరకు ఉంది. ప్రభుత్వరంగ సంస్థలు జారీ చేసిన ఈ బాండ్లలో రిస్క్ చాలా చాలా తక్కువ. ఒక విధంగా ఉండదనే చెప్పుకోవాలి. దీనికితోడు పన్ను ప్రయోజనం కూడా ఉండడం అదనపు ఆకర్షణ.

### తక్కువ ఆదాయం ఉన్న వారికి..?

ఆదాయపన్ను పరిధిలో లేకుండా.. ఆదాయం తక్కువగా ఉన్న వారు ప్రత్యామ్నాయాలను పరిశీలించొచ్చు. 'ఏఏ' రేటెడ్ కార్పొరేట్ బాండ్లలో రిస్క్ కొంత తక్కువగా ఉంటుంది. వీటిల్లో ఈల్డ్స్ 7.4 శాతం మేర ఉన్నాయి. అలాగే, వృద్ధులకు బ్యాంక్ ఎఫ్‌డీలపై 8 శాతం వరకు వడ్డీ రేటు ప్రస్తుతం లభిస్తోంది. కానీ, కార్పొరేట్ బాండ్లు, బ్యాంక్ ఎఫ్‌డీలపై వచ్చే రాబడి పూర్తిగా పన్ను పరిధిలోకి వస్తుంది. మెచ్యూరిటీతో సంబంధం లేకుండా ఆయా పెట్టుబడులపై ఏటా వచ్చే రాబడిని ఆదాయానికి కలిపి చూపించి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అధిక ఆదాయపన్ను శ్లాబు రేటులో ఉన్న వారికి పన్ను చెల్లింపులు పోగా మిగులు నికర రాబడి 4.6-5.1 శాతం మించదు. అయితే, తక్కువ ఆదాయ శ్లాబుల్లో ఉన్న వారు, పన్ను వర్తించేంత ఆదాయం లేని వారికి.. కార్పొరేట్ బాండ్లు, బ్యాంక్ ఎఫ్‌డీలు తదితర సాధనాలను పరిశీలించొచ్చు. ఎందుకంటే వీటి నుంచి వచ్చే వడ్డీ రాబడి కలిసిన తర్వాత కూడా వారి ఆదాయం పన్ను పరిధిలోకి రాదు.

### ఎంపిక ఎలా..?

ఈ బాండ్ల ఎంపిక అంత కష్టమైన విషయం కాదు. ముఖ్యంగా చూడాల్సింది లిక్విడిటీయే. అంటే ఆయా బాండ్లు రోజువారీగా ఎక్స్ఛేంజ్‌లలో ట్రేడ్ అవ్వడంతోపాటు, తగినంత ట్రేడింగ్ వ్యాల్యూమ్ కూడా ఉండాలి. దీనివల్ల కొనుగోలు, విక్రయం సులభంగా మారుతుంది. ఆ తర్వాత చూడాల్సిన మరో ముఖ్యమైన అంశం బాండ్ ఈల్డ్ టు మెచ్యూరిటీ (వైటీఎం). అంటే ఆయా బాండ్‌పై మిగిలి ఉన్న కాలానికి ఎంత రాబడి వస్తుందో ఇది తెలియజేస్తుంది. అధిక లిక్విడిటీ ఉన్న బాండ్‌ను మెరుగైన ధరపై కొనుగోలు చేసుకోవచ్చు. అదే లిక్విడిటీ తగినంత లేని చోట (అమ్మకాలకు ఎక్కువ మంది లేనప్పుడు) బాండ్ కొనుగోలు వ్యయం పెరిగిపోతుంది. దీనివల్ల ఈల్డ్ తగ్గిపోతుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ డేటా ప్రకారం ప్రస్తుతం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో ట్రేడ్ అవుతున్న వాటిల్లో 20 బాండ్లలో మెరుగైన లిక్విడిటీ ఉంటోంది. ఉదాహరణకు 'ఆర్‌ఈసీ బాండ్ '871ఆర్‌ఈసీ28'ను 2014లో 8.71 శాతం వార్షిక రేటుపై జారీ చేయగా.. గత నెలరోజులుగా రోజువారీ ట్రేడింగ్ వ్యాల్యూమ్ ఇందులో 1,534గా ఉంటోంది. ఈ బాండ్‌లో ఇటీవలి వైటీఎం 5.9 శాతంగా ఉంది.

### ఇది అనుకూల తరుణం..

ఆర్‌బీఐ ఇటీవలే రెపో రేటును పావు శాతం తగ్గించింది. రానున్న రోజుల్లో మరో 50 బేసిస్ పాయింట్ల వరకు (0.50 శాతం) రేట్లు తగ్గుతాయని విశ్లేషకుల అంచనాగా ఉంది. ఇప్పటికీ దీర్ఘకాల డెట్ సాధనాలపై రాబడులు మెరుగ్గానే ఉన్నాయని చెప్పుకోవచ్చు. కనుక డెట్ సాధనాల్లో పెట్టుబడులు పెట్టుకోవాలని భావించే వారికి ప్రస్తుతం అనుకూల సమయం. పన్ను లేకపోవడం, పెట్టుబడులపై గరిష్ట పరిమితి లేకపోవడంతో ట్యాక్స్ ఫ్రీ బాండ్లు అధిక ఆదాయ వర్గాలకు మెరుగైన సాధనం అవుతుంది. పైగా ట్యాక్స్ ఫ్రీ బాండ్ల జారీ నిలిచిపోయింది. అంటే కొత్తగా బాండ్ల ఇష్యూలు రావడం లేదు. కనుక వీటిల్లో పెట్టుబడులు పెట్టుకోవాలంటే సెకండరీ మార్కెట్లో ట్రేడ్ అవుతున్న వాటి నుంచే ఎంపిక చేసుకోవాలి. ఇన్వెస్టర్లు ఇక్కడి నుంచి ఎంత కాలానికి పెట్టుబడులు పెట్టుకోవాలని అనుకుంటున్నారో.. అంత కాలంలో మెచ్యూరిటీ తీరిపోయే ట్యాక్స్ ఫ్రీ బాండ్లను ఎంపిక చేసుకోవడం మంచి నిర్ణయం అవుతుంది.


రిటర్నులు ఆకర్షణీయం

సెకండరీ మార్కెట్లో ట్యాక్స్ ఫ్రీ బాండ్లలో పెట్టుబడులు పెట్టే వారు మార్కెట్ రేటు కంటే ప్రధానంగా ఈల్డ్ టు మెచ్యూరిటీ (వైటీఎం)పైనే దృష్టి సారించాలి. ఇన్వెస్టర్ ఒక బాండ్‌ను కొనుగోలు చేసిన దగ్గర్నుంచి, అది మెచ్యూరిటీ అయ్యే వరకు ఏటా వచ్చే రాబడిని వైటీఎం సూచిస్తుంది. 15 ట్యాక్స్ ఫ్రీ బాండ్ల సిరీస్‌లలో ప్రస్తుతం వైటీఎం 5.5 శాతం నుంచి 5.9 శాతం మధ్య ఉంది.

## ఆదిమ గెలాక్సీ చిక్కింది

### విశ్వపు వెలుగుల గుట్టు విప్పింది

### గుర్తించిన జేమ్స్ వెబ్ టెలిస్కోప్



అనంత విశ్వంలో మనకు అత్యంత సుదూరంలో ఉన్న ఒక నక్షత్ర మండలాన్ని జేమ్స్ వెబ్ టెలిస్కోప్ తాజాగా గుర్తించింది. దీన్ని అత్యంత ఆదిమ గెలాక్సీల్లో ఒకటిగా భావిస్తున్నారు. ఎదుకంటే విశ్వావిర్భావానికి మూల కారణమని భావిస్తున్న బిగ్‌బ్యాంగ్ జరిగిన కేవలం 33 కోట్ల ఏళ్లకే అది పురుడు పోసుకుంది! విశ్వం వయసు 1,380 కోట్ల ఏళ్లని అంచనా. ఈ లెక్కన ఈ గెలాక్సీ ఎంత పురాతనమైనదో అర్థం చేసుకోవచ్చు. దీనికి జేడ్స్-జీఎస్-జెడ్13-1గా సైంటిస్టులు నామకరణం చేశారు. భూమి వయసు 450 కోట్ల సంవత్సరాలన్నది తెలిసిందే. అయితే, "జేడ్ గెలాక్సీ కేవలం 230 కాంతి సంవత్సరాల విస్తీర్ణంలోనే వ్యాపించింది. ఆ లెక్కన మన పాలపుంత కంటే ఇది వందలాది రెట్లు చిన్నదే" అని సైంటిస్టులు వివరించారు. కానీ దీని గుర్తింపుకు ఉన్న విశిష్టత అంతా ఇంతా కాదు.

### చీకట్లను చీల్చుకుని...

మనకు ఇప్పటిదాకా తెలిసిన అత్యంత పురాతన గెలాక్సీల్లో జేడ్స్ నాలుగోది. కానీ వాటన్నింట్లోకీ ఇది అత్యంత ప్రకాశవంతమైనది మాత్రం ఇదే. తద్వారా అయానీకరణ దశకు జేడ్స్ తొలి రుజువుగా నిలిచిందని ఈ అధ్యయనంలో పాల్గొన్న సైంటిస్టుల బృందం సంబరపడుతోంది. బిగ్‌బ్యాంగ్‌తో పురుడు పోసుకున్న విశ్వం క్షణాల వ్యవధిలోనే శరవేగంగా, అనంతంగా విస్తరించడం మొదలు పెట్టిందన్నది సైంటిస్టుల భావన. నవజాత దశను దాటి కాస్త చల్లబడ్డాక చాలాకాలం పాటు వైశ్విక అంధకార యుగం కొనసాగిందని చెబుతారు. ఆ దశలో విశ్వం మొత్తాన్నీ హైడ్రోజన్ వాయువు దట్టంగా కప్పేయడమే ఇందుకు కారణం. "దాంతో విశ్వమంతా కేవలం హైడ్రోజన్, హీలియం, కృష్ణరాశితో కూడిన ముద్దగా మిగిలిపోయింది. ఆ తర్వాత విశ్వపు తొలి తారలు, కృష్ణబిలాలు, గెలాక్సీలు పురుడుపోసుకున్నాయి. వాటినుంచి నుంచి అతి శక్తిమంతమైన పరారుణ కాంతి ఉద్గారాలు వెలువడ్డాయి. విశ్వాన్ని చిరకాలంగా కప్పి ఉంచిన తటస్థ హైడ్రోజన్ వాయు మండలాన్ని ఛేదించాయి. తొట్టతొలి వెలుగు కిరణాలుగా నిలిచిపోయాయి" అని కోపెన్‌హాగన్ యూనివర్సిటీ కాస్మిక్ డాన్ సెంటర్‌కు చెందిన ఆస్ట్రో ఫిజిసిస్టు జోరిస్ విట్‌స్టాక్ వెల్లడించారు. తాజా అధ్యయనానికి ఆయనే సారథ్యం వహించారు. "అలా విశ్వం అయానీకరణ దశలో తొలిసారిగా వెలుగులు విరజిమ్మడం మొదలైంది. అందుకే దీన్ని విశ్వానికి పొద్దు పొడుపుగా చెబుతుంటారు. జేడ్స్ గెలాక్సీ సరిగ్గా ఆ పరివర్తన దశకు చెందినదని తేలింది" అని విట్‌స్టాక్ వివరించారు. "ఇప్పటిదాకా మనకు చిక్కిన ఇతర సుదూర గెలాక్సీలకు భిన్నంగా జేడ్స్ అత్యంత స్పష్టంగా కన్పిస్తుండటం వెనక కారణం కూడా ఇదే. అందులో అత్యంత శక్తిమంతమైన పరారుణ రేడియేషన్ వంటిది ఉందనేందుకు ఇది నిదర్శనం. అయానీకరణం చెందిన హైడ్రోజన్ దాని చుట్టూ భారీగా పరుచుకుని ఉంది" అని చెప్పుకొచ్చారు. ఈ అధ్యయన వివరాలను జర్నల్ నేచర్‌లో ప్రచురించారు.

# ప్రజా ఆరోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు చేశాం




హిసార్ (హర్యానా) : ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల క్లోను ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించింది' అని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచనున్నాం' అని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపోయింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

# ఆఫ్‌షోర్ మైనింగ్‌కు ప్రయివేటు టెండర్లను ప్రభుత్వం రద్దు చేయాలి




న్యూఢిల్లీ : కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో ఆఫ్‌షోర్ మైనింగ్ (సముద్ర తీరప్రాంతంలో ఇసుక, సముద్రంలో సహజ సంపద, సున్నపు మట్టి)కు టెండర్లను రద్దు చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి ఇటీవల లేఖ రాశారు. మార్చి 25న రాసిన లేఖ రాహుల్ వాట్సాప్ ద్వారా షేర్ చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుంది. జీవరాశికి జరిగే నష్టాన్ని అంచనా వేయకుండానే మైనింగ్‌కు ప్రైవేటు టెండర్లను ఆహ్వానించడం పట్ల తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌కు స్థానికుల అభిప్రాయం, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించకుండా అనుమతించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మోడికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ చట్టం 2023 తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొందని రాహుల్ తెలిపారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో గనుల మంత్రిత్వశాఖ 13 ఆఫ్‌షోర్ బ్లాక్‌లకు లైసెన్స్ మంజూరు చేసినప్పుడు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేశారు. అలాగే ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల ముఖ్యంగా కొల్లంలో వినాశకరమైన ప్రభావం చూపుతుందని కేరళ విశ్వవిద్యాలయంలోని అక్వాటిక్ బయాలజీ మరియు ఫిషరీస్ విభాగానికి చెందిన మెరైన్ మానిటరింగ్ ల్యాబ్ (ఎంఎంఎల్) నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైందని రాహుల్ పేర్కొన్నారు. కేరళలో 11 లక్షల మందికిపైగా ప్రజలు చేపల వేటపై ఆధారపడుతున్నారు. ఈ మైనింగ్ వల్ల వారి జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ మైనింగ్ వల్ల ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని అంచనా వేయకుండానే ఉద్దేశపూర్వకంగానే మోడీ ప్రభుత్వం ప్రయివేటుకి అప్పగించడం ఆందోళకరం అని ఆయన లేఖలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రయివేటు టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని రాహుల్ లేఖలో పేర్కొన్నారు.

# శిథిలాల నుండి సజీవంగా గర్భవతి..!



మయన్మార్ : మయన్మార్-థాయ్ లాండ్ దేశాలను మహా భూకంపం కుదిపేసింది.. ఈ ఘోర విపత్తులో మృతుల సంఖ్య 1700 దాటినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే మృతదేహాలు కంపుకొడుతున్నాయి. ఎన్నో ఇబ్బందుల మధ్య సహాయకచర్యలు కొనసాగుతున్నాయి.. శిథిలాల కింద చిక్కుకుపోయినవారిని రక్షించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.. మూడు రోజుల అనంతరం సహాయక సిబ్బంది ఓ గర్భిణిని సజీవంగా శిథిలాల కింది నుంచి బయటకు తెచ్చారు. మాండలేలోని గ్రేట్‌వాల్ హోటల్ శిథిలాల నుంచి ఆమెను బయటకు తీసినట్లు అధికారులు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. మహిళను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ఈక్రమంలో శిథిలాల కింద చిక్కుకుపోయిన తమవారు సజీవంగా ఉండొచ్చనే ఆశతో అనేకమంది తమ చేతులతోనే శిథిలాలను తొలగిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. శిథిలాలను పూర్తిగా తొలగించడానికి కనీసం రెండు నెలల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. మయన్మార్, థాయ్ లాండ్ దేశాలను ఆదుకోవడానికి ప్రపంచ దేశాలు ముందుకొచ్చాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు, ఆహార ప్యాకెట్లను అందించింది. అటు అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రిని పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో-గుటెరస్ వెల్లడించారు.

# రూ.25 లక్షల రివార్డు ఉన్న మహిళా మావోయిస్టు మృతి



రారుపూర్ : సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ. 25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించారు. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది.

## దూర దేశాల్లో నిత్య వేధింపులు
## దక్షిణకొరియా చిన్నారుల దైన్యం
## దర్యాప్తు కమిషన్ విచారణలో వెలుగులోకి
## దశాబ్దాలుగా లోపభూయిష్టంగా కార్యక్రమం
## ప్రభుత్వ క్షమాపణకు కమిషన్ సిఫార్సు

# దత్తత పర్వంలో... దారుణ కోణం!



దత్తత మాటున దారుణాలు. కొరియా యుద్ధం తాలూకు విషాదంలో మరో చీకటి అధ్యాయం. దీనికి సంబంధించి తాజాగా బహిర్గతమైన విషయాలు విస్మయం కలిగిస్తున్నాయి. 1950ల్లో యుద్ధం కారణంగా దక్షిణ కొరియా పేదరికంలో కూరుకుపోయింది. జనం తమ సంతానాన్ని పోషించుకోలేని దుస్థితికి దిగజారడంతో వారిని ఆదుకునే సాకుతో ప్రభుత్వం తెచ్చిన పథకం అక్రమాలకు నెలవుగా, అంతులేని విషాదానికి చిరునామాగా మారింది. తొలుత ప్రశంసలు అందుకున్నా విదేశీ దత్తత పథకంలోని చీకటి కోణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో ఎన్నో అక్రమాలు జరిగాయని, లక్షలాది మంది చిన్నారులు సొంతవారికి దూరమై విదేశాల్లో కష్టాల పాలయ్యారని దీనిపై విచారణకు నియమించిన కమిషన్ కుండబద్దలు కొట్టింది. "ఇది పిల్లల భవిష్యత్తులో క్రూర చెలగాటం. దీనికి ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి" అని సిఫార్సు చేసింది. దత్తత పేరుతో దూర దేశాలకు తరలిపోయిన తమ చిన్నారుల కన్నీటి గాథలు దక్షిణ కొరియన్లను కంటతడి పెట్టిస్తున్నాయిప్పుడు...!

### విదేశాల్లో మొదలైన కష్టాలు

దత్తత తీసుకున్న తల్లిదండ్రుల చెంత హాయిగా పెరిగిన పిల్లలు కొందరే. అత్యధికులు బానిసలుగా బతికారు. సరైన పోషణ, సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హింస, వేధింపులు నిత్యకృత్యమయ్యాయి. దత్తత తండ్రుల చేతుల్లో అత్యాచారాలకు బలైన అమ్మాయిలు కోకొల్లలు. దత్తత సమయంలో తప్పుడు ఊళ్లు, పేర్లు, అన్నీ మార్చేసిన కారణంగా అసలు తమ కన్న తల్లిదండ్రులు ఎవరనేదీ పెద్దయ్యాక ఆ పిల్లలకు తెలీకుండా పోయింది. నార్వేలో జీవిస్తున్న 60 ఏళ్ల ఇంగర్ టోన్ ఉయిలాండ్ షిన్ కన్నీటిగాథ ఇలాంటిదే. "13 ఏళ్ల వయసులో నన్ను దత్తత తీసుకుని నార్వేకు తీసుకొచ్చారు. తిండి, వాతావరణం ఏదీ నాకు సరిపడలేదు. పెంపుడు తండ్రి లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయి. నాకన్నా పెంపుడు కుక్కనే బాగా చూసుకునేవాళ్లు. చేసిన నేరానికి శిక్ష అనుభవించకుండానే వాళ్లు చనిపోయారు. నేను మాత్రం ఇలా మిగిలిపోయా. చిన్ననాటి జ్ఞాపకాలు, అందమైన బాల్యం, సర్వం కోల్పోయా" అంటూ కన్నీటిపర్యంతమయ్యారు. అమెరికా, ఆస్ట్రేలియాతో పాటు యూరప్‌లోని ఎన్నో దేశాలకు దత్తు వెళ్లిన ఆయిలాండ్ వంటి చిన్నారుల కన్నీటిగాథలు కోకొల్లలని 'ట్రూత్ అండ్ రీకన్సిలియేషన్ కమిషన్' పేర్కొంది. మూడేళ్ల దర్యాప్తు తర్వాత బుధవారం సమగ్ర నివేదిక సమర్పించింది. అంతర్జాతీయ దత్తత చట్టాలు, చిన్నారుల పరిరక్షణపై 'ది హేగ్ ఒడంబడిక'ను దక్షిణ కొరియా ప్రభుత్వం తుంగలో తొక్కిందని కమిషన్ చైర్‌పర్సన్ పార్క్‌సన్ యంగ్ మండిపడ్డారు.

### ఎందుకీ దుస్థితి?

1950వ దశకంలో కొరియా ద్వీపకల్పంలో మొదలైన యుద్ధమే ఈ దత్తత దారుణాలకు ప్రధాన కారణం. దేశ భూభాగంలో ఉత్తరభాగం డెమొక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా (డీపీఆర్‌కే)గా, దక్షిణభాగం రిపబ్లిక్ ఆఫ్ కొరియాగా రెండు ముక్కలైంది. ఐక్యరాజ్యసమితి ఆంక్షలు విధించినాసరే అమెరికాసహా 17 దేశాలు ద.కొరియాకు మద్దతు ప్రకటించాయి. చైనా, రష్యాలు ఉత్తరకొరియాకు అండగా నిలబడ్డాయి. చాన్నాళ్లు కొనసాగిన ఈ యుద్ధంలో ఒక్క దక్షిణకొరియాలోనే దాదాపు 2,00,000 మందికిపైగా మహిళలు తమ భర్తలను కోల్పోయి వితంతువులుగా మిగిలిపోయారు. మరో 1,00,000 మంది చిన్నారులు అనాథలయ్యారు. వితంతులు తమ పిల్లలను పెంచే స్తోమతలేక అనాథాశ్రమాల్లో చేర్పించారు. దీంతో దేశవ్యాప్తంగా అనాథాశ్రయాల్లో చిన్నారుల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోయింది. యుద్ధంకారణంగా పేదరికం కోరల్లో చిక్కుకుపోయిన ద.కొరియా సర్కార్‌కు వీళ్ల పోషణ పెద్ద భారంగా తయారైంది. యుద్ధంలో ద.కొరియాకు సాయంగా దేశంలో తిష్టవేసిన అమెరికా సైనికులు స్థానిక మహిళలతో సంబంధాలు పెట్టుకోవడంతో లక్షలాది మంది చిన్నారులు జన్మించారు. ఇలాంటి వాళ్లకు సమాజంలో ఆదరణ కరువైంది. ఛీత్కారాలను ఎదుర్కొన్నారు. వితంతువుల పిల్లలు, అమెరికన్ల పిల్లలు, అనాథాశ్రయాల్లోని చిన్నారుల బాగోగులు చూసేందుకు ప్రభుత్వం విదేశీ దత్తత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వీళ్లను దత్తత తీసుకునేందుకు పశ్చిమదేశాల్లోని జంటలు తెగ ఆసక్తి చూపించారు. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్‌లోని కొన్ని దేశాల నుంచి దత్తత డిమాండ్లు అధికమయ్యాయి. 1954లో ఈ ధోరణి ఊపందుకుంది. 1948 నుంచి 1960 వరకు సింగ్‌మాన్ రీ పాలనకాలంలో, తర్వాత పార్క్ చుంగ్ హీ హయాంలో 1961నుంచి 1979 కాలంలో ఈ పోకడ విపరీతంగా పెరిగిపోయింది.

### వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

దత్తత ప్రక్రియ పూర్తి లోపభూయిష్టమని, తమను అన్యాయంగా, అక్రమంగా విదేశాలకు తరలించారని చాలామంది చిన్నారులు పెద్దయ్యాక ఫిర్యాదులు చేశారు. వాటిపై కమిషన్ దర్యాప్తులో విస్మయకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. "దత్తత ప్రక్రియ తప్పులతడకగా సాగింది. పేర్లు మార్చేయడం, తల్లిదండ్రులున్నా అనాథ అని పేర్కొనడం వంటి ఎన్నో అక్రమాలు వెలుగు చూశాయి. విదేశీ జంటలకు అప్పగింతపై నెలవారీ పరిమితి ఉన్నా ఆ కోటాను ప్రభుత్వమే తుంగలో తొక్కింది. అలా ప్రైవేట్ ఏజెన్సీలు దశాబ్దాలుగా లక్షలాది మంది చిన్నారులను విదేశాలకు తరలించాయి. ఉచితంగా జరగాల్సిన దత్తత ప్రక్రియలో అడుగడుగునా భారీగా నగదు చేతులు మారింది" అని కమిషన్ పేర్కొంది. ఎట్టకేలకు 2023లో దత్తత ప్రక్రియలో కఠిన నిబంధనలను అమల్లోకి తెచ్చారు. ఇకపై ప్రైవేట్ ఏజెన్సీలకు బదులు విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో దత్తత కార్యక్రమం నడుస్తుందని ప్రకటించింది. కానీ కమిషన్ వెల్లడించిన కఠోర వాస్తవాలపై మాత్రం ప్రభుత్వం పెదవి విప్పలేదు. తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని తెలినా క్షమాపణ చెప్పలేదు. దీనిపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### దారి తప్పిన పథకం

పశ్చిమ దేశాల జంటలకు అనాథలను దత్తతనిచ్చే కార్యక్రమం మొదట్లో సవ్యంగా సాగినా రానురాను ఇది అక్రమాలకు నెలవుగా తయారైంది. దత్తత ప్రక్రియ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం పూర్తిగా ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించి చేతులు దులుపుకుంది. దీంతో ఈ ఏజెన్సీలు పశ్చిమదేశాల జంటల నుంచి అత్యధిక మొత్తాలను వసూలుచేసి వాళ్లకు నచ్చిన పిల్లలను విదేశాలకు తరలించడం మొదలెట్టాయి. ఇందుకోసం ఏజెన్సీలు ఎన్నో అక్రమ మార్గాలను ఎంచుకున్నాయి. అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు పిల్లల అసలు పేర్లను మార్చేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించేవారు. కుటుంబాలతో ఉంటున్న అందంగా, పుష్టిగా ఉన్న చిన్నారులు కొందరిని కిడ్నాప్ చేసి మరీ విదేశాలకు తరలించారు. కుటుంబాలకు చెందిన పిల్లలను అనాథలుగా ముద్రవేసి విదేశీ జంటలకు అప్పగించారు. ఇలా లక్షలాది మంది చిన్నారులను దేశం దాటించారు.

# నిజంగా హర్షణీయం!



కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని సమూలంగా మార్చేసింది. దాని పర్యవసానాల్లో ఒకటి, బయటికి వెళ్లే పనిలేకుండా చేయగలిగే పనుల గురించి ఆలోచించడం. అలాంటి ఒక కారణంతో మొదలైన 'హర్షణీయం' తెలుగు పాడ్‌కాస్ట్, సమస్త సాహిత్య ప్రపంచాన్ని తెలుగు గడపలోకి తెచ్చిపెట్టింది. అంతేనా? అనువాద ప్రపంచంలోకి అడుగుపెట్టాలనుకునే ఏ భాషవారికైనా ఒక ఆన్ లైన్ నిధిగా రూపొందింది. 2020 మార్చ్‌లో ముందు తెలుగులో ప్రారంభమై, తర్వాత తెలుగు%-% ఆంగ్లంగా మారి, అటుపై ఆంగ్లంలోకి కూడా వ్యాపించిన ఈ పాడ్‌కాస్ట్ 'నూరు మంది అనువాదకుల' సిరీస్‌ను ఇటీవలే ముగించుకుంది. ఇందులో మలయాళం, తమిళం, కన్నడం, గుజరాతీ లాంటి భారతీయ భాషల్లోంచి ఆంగ్లంలోకి అనువదిస్తున్నవారితో పాటు%-% థాయి, ఉజ్బెక్, వియత్నమీస్, హంగేరియన్, తుర్కిష్, నార్వేజియన్, మంగోలియన్, కిస్వాహిలీ లాంటి భాషల ఆంగ్లానువాదకుల ఇంటర్వ్యూలు ఉన్నాయి. దోస్తోవ్‌స్కీ ఉపరితల అంశాల మీద సమయం వృథా చేయరని చెబుతారు, గతేడాదే 'బ్రదర్స్ కరమజోవ్'కు మరో ఆంగ్లానువాదం వెలువరించిన మైకేల్ ఆర్. కట్జ్. మనిషిని మలిచే కీలక క్షణాలు, విశ్వాసం, నైతికత, హింస, తీవ్రోద్వేగాల మీద దోస్తోవ్‌స్కీ దృష్టి ఉంటుందని అంటారు. పంతొమ్మిదో శతాబ్దపు రష్యన్ సాహిత్యాన్ని బోధించే మైకేల్ సుమారు 20 రష్యా నవలల్ని అనువదించారు. దోస్తోవ్‌స్కీ 'నోట్స్ ఫ్రమ్ అండర్‌గ్రౌండ్'లోని తొలి 30 పేజీలు అనువాదానికి అసలు లొంగనివని ఆయన అభిప్రాయం. ఒక పుస్తకం పుట్టించే తక్షణ స్పందనే దాన్ని అనువాదానికి పూనుకునేలా చేస్తుందని చెబుతారు అరుణవ సిన్హా. పదహారేళ్ల కాలంలో సుమారు 80 పుస్తకాల్ని బంగ్లా నుంచి ఆయన ఆంగ్లంలోకి అనువదించారు. సగటున ఏడాదికి ఐదు పుస్తకాలు! ఒక దానిలో దిగితే అందులో మునిగిపోవడమే ఇంత వేగంగా అనువదించడానికి కారణమంటారు. ఫుట్‌నోట్ ఇవ్వాల్సి రావడాన్ని ఒక వైఫల్యంగా చూస్తారు హిందీ, ఉర్దూ నుంచి అనువాదాలు చేసే అమెరికన్ డైసీ రాక్‌వెల్. భాషల మీద ప్రేమతో ఆమె దాదాపు పదిహేను భాషలు నేర్చుకున్నారు. ఇంకా, కరీమ్ అబ్దుల్ రహమాన్ (కుర్దిష్), జెస్సికా కోహెన్ (హీబ్రూ), లోలా రోజర్స్ (ఫిన్నిష్) లాంటివాళ్లు ఈ పాడ్‌కాస్ట్‌లో తమ ఆలోచనలను పంచుకున్నారు. అనువాద క్రాఫ్ట్‌తో పాటు మొత్తంగా అనువాద ఎకో సిస్టమ్ గురించి ఇంత విస్తారంగా ఒకేచోట మాట్లాడిన పాడ్‌కాస్ట్ ప్రపంచంలో ఇంకోటి లేదని ఐస్‌లాండిక్ అనువాదకురాలు విక్టోరియా క్రిబ్ కితాబునివ్వడం హర్షణీయం అందుకున్న ప్రశంసల్లో ఒకానొకటి. మూడు దశాబ్దాలుగా స్నేహితులైన ఇంజినీరింగ్ క్లాస్‌మేట్లు హర్ష, అనిల్, గిరి ఉద్యోగాలు చేస్తూనే, పాఠకులుగా తమ అభిరుచితో 'హర్షణీయం' మొదలుపెట్టారు. ఇందులో హర్ష కథకుడు, అనిల్ అనువాదకుడు, గిరి సాంకేతిక నిపుణుడు. వక్తలను ఎంచుకోవడం, ప్రశ్నలు కూర్చుకోవడం ముగ్గురూ కలిసి చేస్తారు. ఎడిటింగ్ బాధ్యత కుదిరినవాళ్లు తీసుకుంటారు. ఇంటర్వ్యూలు మాత్రం అనిల్ చేస్తారు. సాహితీవేత్తలను ఇంటర్వ్యూలు చేయడంలో ప్రొఫెసర్ మృణాళిని 'అక్షర యాత్ర' తమకు స్ఫూర్తి అంటారు. ముందు తెలుగు రచయితల సంభాషణలతో మొదలుపెట్టి, తర్వాత ఇరవై నాలుగు రాష్ట్రాల్లోని పర్యావరణవేత్తల అభిప్రాయాలకు వేదికై, బిభూతీభూషణ్ బంధోపాధ్యాయ 'వనవాసి' నవలను యాభై వారాలు ఆడియోగా ఇచ్చి, తర్వాత అనువాదకుల వైపు మళ్లారు. లోప్రొఫైల్‌లో ఉండే అనువాదకుల మెయిల్స్, కాంటాక్ట్ నంబర్స్ సంపాదించడం, వాళ్లకు తమ వివరాలు చెబుతూ సందేశాలు పంపడం, ఒక్కోసారి ఎనిమిది నెలల తర్వాత కుదురుతుందని చెబితే వేచివుండి(ఉదా: మైకేల్ కట్జ్) మళ్లీ సంప్రదించడం, ప్రశ్నలు ముందే పంపడం, విదేశీయుల సమయాన్ని బట్టి రాత్రుళ్లు మాట్లాడటం, వివాదాల జోలికి పోకుండా పుస్తకాల మీదే ఫోకస్ పెట్టడం వీళ్ల పనితీరు. ఎక్కువ అనువాదాలు జరిగే ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్ అనువాదకులు కూడా సహజంగానే ఈ పాడ్‌కాస్ట్‌లో చోటుచేసుకున్నారు. 'ది హర్షణీయం పాడ్‌కాస్ట్ అండ్ ఇట్స్ ఇటాలియన్ లిటరేచర్ ఇన్ ట్రాన్స్‌లేషన్' పేరుతో 'ద గ్లోబల్ లిటరేచర్ ఇన్ లైబ్రరీస్ ఇనీషియేటివ్' 2024 నవంబర్‌లో వీళ్ల పాడ్‌కాస్ట్‌ను ప్రస్తావించడం విశేషం. కొన్నింటికి కాలం కూడా కలిసిరావాలి. ఇంకో కాలంలో అయితే ఇలాంటిది జరిగే అవకాశం లేదు. కొన్ని మెయిల్స్‌తో, ఒక్క ఫోన్‌కాల్‌తో ప్రపంచంలో ఎక్కడో ఉన్నవారితో సంభాషించడం ఎలా సాధ్యం? కాని కలిసొచ్చే కాలంలో కూడా ఎంతమంది ఇలాంటి పనికి పూనుకున్నారు? అందుకే వీళ్ల పని హర్షణీయం. తెలుగు భాషలోని 56 అక్షరాలన్ని దేశాల వారితోనైనా మాట్లాడాలని సరదాగా వీళ్లు పెట్టుకున్న లక్ష్యం నెరవేరింది. అనువాదకుల సిరీస్‌లో భాగంగా, గతేడాది ప్రతిష్ఠాత్మక బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్ లాంగ్‌లిస్ట్‌లోని పదముగ్గురు అనువాదకులతోనూ సంభాషించారు. ఈ ఏడాది లాంగ్‌లిస్ట్‌లోని రిఫరెన్సుల్ని సాక్షాత్తూ 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' అడ్మినిస్ట్రేటర్ ఫియమెత్తా రోకో ఇచ్చి ఇంటర్వ్యూలకు సహకరించడం వీళ్ల విశ్వసనీయతకు చిహ్నం. ఈ సంభాషణలు ఈ ఏప్రిల్‌లోనే ప్రసారం అవుతాయి. అక్కడివాళ్లను ఇక్కడికి తెస్తున్నారు సరే, తెలుగువాళ్లు అటుపోయే మార్గమేమిటి? 'తెలుగులో గొప్ప రచయితలు చాలామంది ఉన్నారు. కానీ ముందు ఆంగ్లంలోకి అనువాదం కావడంబీ ముఖ్యంగా యూకే, యూఎస్‌లో ప్రచురితం కావడం అతిపెద్ద సవాలు. దానికి నాణ్యమైన అనువాదకులతో పాటు నిబద్ధత ఉన్న ప్రచురణకర్తలు అవసరం' అని చెబుతారు అనిల్. తెలుగు సాహిత్యంలో ఆ వాతావరణం క్రమంగా చోటుచేసుకుంటోందనీ, రెండేళ్లలో సానుకూల మార్పు చూడబోతున్నామనీ అంటారు. ఇది ఇంకోరకంగా హర్షణీయం.

నిజంగా హర్షణీయం!

కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని సమూలంగా మార్చేసింది. దాని పర్యవసానాల్లో ఒకటి, బయటికి వెళ్లే పనిలేకుండా చేయగలిగే పనుల గురించి ఆలోచించడం. అలాంటి ఒక కారణంతో మొదలైన 'హర్షణీయం' తెలుగు పాడ్‌కాస్ట్, సమస్త సాహిత్య ప్రపంచాన్ని తెలుగు గడపలోకి తెచ్చిపెట్టింది. అంతేనా? అనువాద ప్రపంచంలోకి అడుగుపెట్టాలనుకునే ఏ భాషవారికైనా ఒక ఆన్ లైన్ నిధిగా రూపొందింది. 2020 మార్చ్‌లో ముందు తెలుగులో ప్రారంభమై, తర్వాత తెలుగు-ఆంగ్లంగా మారి, అటుపై ఆంగ్లంలోకి కూడా వ్యాపించిన ఈ పాడ్‌కాస్ట్ 'నూరు మంది అనువాదకుల' సిరీస్‌ను ఇటీవలే ముగించుకుంది. ఇందులో మలయాళం, తమిళం, కన్నడం, గుజరాతీ లాంటి భారతీయ భాషల్లోంచి ఆంగ్లంలోకి అనువదిస్తున్నవారితో పాటు-థాయి, ఉజ్బెక్, వియత్నమీస్, హంగేరియన్, తుర్కిష్, నార్వేజియన్, మంగోలియన్, కిస్వాహిలీ లాంటి భాషల ఆంగ్లానువాదకుల ఇంటర్వ్యూలు ఉన్నాయి. దోస్తోవ్‌స్కీ ఉపరితల అంశాల మీద సమయం వృథా చేయరని చెబుతారు, గతేడాదే 'బ్రదర్స్ కరమజోవ్'కు మరో ఆంగ్లానువాదం వెలువరించిన మైకేల్ ఆర్. కట్జ్. మనిషిని మలిచే కీలక క్షణాలు, విశ్వాసం, నైతికత, హింస, తీవ్రోద్వేగాల మీద దోస్తోవ్‌స్కీ దృష్టి ఉంటుందని అంటారు. పంతొమ్మిదో శతాబ్దపు రష్యన్ సాహిత్యాన్ని బోధించే మైకేల్ సుమారు 20 రష్యా నవలల్ని అనువదించారు. దోస్తోవ్‌స్కీ 'నోట్స్ ఫ్రమ్ అండర్‌గ్రౌండ్'లోని తొలి 30 పేజీలు అనువాదానికి అసలు లొంగనివని ఆయన అభిప్రాయం. ఒక పుస్తకం పుట్టించే తక్షణ స్పందనే దాన్ని అనువాదానికి పూనుకునేలా చేస్తుందని చెబుతారు అరుణవ సిన్హా. పదహారేళ్ల కాలంలో సుమారు 80 పుస్తకాల్ని బంగ్లా నుంచి ఆయన ఆంగ్లంలోకి అనువదించారు. సగటున ఏడాదికి ఐదు పుస్తకాలు! ఒక దానిలో దిగితే అందులో మునిగిపోవడమే ఇంత వేగంగా అనువదించడానికి కారణమంటారు. ఫుట్‌నోట్ ఇవ్వాల్సి రావడాన్ని ఒక వైఫల్యంగా చూస్తారు హిందీ, ఉర్దూ నుంచి అనువాదాలు చేసే అమెరికన్ డైసీ రాక్‌వెల్. భాషల మీద ప్రేమతో ఆమె దాదాపు పదిహేను భాషలు నేర్చుకున్నారు. ఇంకా, కరీమ్ అబ్దుల్ రహమాన్ (కుర్దిష్), జెస్సికా కోహెన్ (హీబ్రూ), లోలా రోజర్స్ (ఫిన్నిష్) లాంటివాళ్లు ఈ పాడ్‌కాస్ట్‌లో తమ ఆలోచనలను పంచుకున్నారు. అనువాద క్రాఫ్ట్‌తో పాటు మొత్తంగా అనువాద ఎకో సిస్టమ్ గురించి ఇంత విస్తారంగా ఒకేచోట మాట్లాడిన పాడ్‌కాస్ట్ ప్రపంచంలో ఇంకోటి లేదని ఐస్‌లాండిక్ అనువాదకురాలు విక్టోరియా క్రిబ్ కితాబునివ్వడం హర్షణీయం అందుకున్న ప్రశంసల్లో ఒకానొకటి. మూడు దశాబ్దాలుగా స్నేహితులైన ఇంజినీరింగ్ క్లాస్‌మేట్లు హర్ష, అనిల్, గిరి ఉద్యోగాలు చేస్తూనే, పాఠకులుగా తమ అభిరుచితో 'హర్షణీయం' మొదలుపెట్టారు. ఇందులో హర్ష కథకుడు, అనిల్ అనువాదకుడు, గిరి సాంకేతిక నిపుణుడు. వక్తలను ఎంచుకోవడం, ప్రశ్నలు కూర్చుకోవడం ముగ్గురూ కలిసి చేస్తారు. ఎడిటింగ్ బాధ్యత కుదిరినవాళ్లు తీసుకుంటారు. ఇంటర్వ్యూలు మాత్రం అనిల్ చేస్తారు. సాహితీవేత్తలను ఇంటర్వ్యూలు చేయడంలో ప్రొఫెసర్ మృణాళిని 'అక్షర యాత్ర' తమకు స్ఫూర్తి అంటారు. ముందు తెలుగు రచయితల సంభాషణలతో మొదలుపెట్టి, తర్వాత ఇరవై నాలుగు రాష్ట్రాల్లోని పర్యావరణవేత్తల అభిప్రాయాలకు వేదికై, బిభూతీభూషణ్ బంధోపాధ్యాయ 'వనవాసి' నవలను యాభై వారాలు ఆడియోగా ఇచ్చి, తర్వాత అనువాదకుల వైపు మళ్లారు. లోప్రొఫైల్‌లో ఉండే అనువాదకుల మెయిల్స్, కాంటాక్ట్ నంబర్స్ సంపాదించడం, వాళ్లకు తమ వివరాలు చెబుతూ సందేశాలు పంపడం, ఒక్కోసారి ఎనిమిది నెలల తర్వాత కుదురుతుందని చెబితే వేచివుండి(ఉదా: మైకేల్ కట్జ్) మళ్లీ సంప్రదించడం, ప్రశ్నలు ముందే పంపడం, విదేశీయుల సమయాన్ని బట్టి రాత్రుళ్లు మాట్లాడటం, వివాదాల జోలికి పోకుండా పుస్తకాల మీదే ఫోకస్ పెట్టడం వీళ్ల పనితీరు. ఎక్కువ అనువాదాలు జరిగే ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్ అనువాదకులు కూడా సహజంగానే ఈ పాడ్‌కాస్ట్‌లో చోటుచేసుకున్నారు. 'ది హర్షణీయం పాడ్‌కాస్ట్ అండ్ ఇట్స్ ఇటాలియన్ లిటరేచర్ ఇన్ ట్రాన్స్‌లేషన్' పేరుతో 'ద గ్లోబల్ లిటరేచర్ ఇన్ లైబ్రరీస్ ఇనీషియేటివ్' 2024 నవంబర్‌లో వీళ్ల పాడ్‌కాస్ట్‌ను ప్రస్తావించడం విశేషం. కొన్నింటికి కాలం కూడా కలిసిరావాలి. ఇంకో కాలంలో అయితే ఇలాంటిది జరిగే అవకాశం లేదు. కొన్ని మెయిల్స్‌తో, ఒక్క ఫోన్‌కాల్‌తో ప్రపంచంలో ఎక్కడో ఉన్నవారితో సంభాషించడం ఎలా సాధ్యం? కాని కలిసొచ్చే కాలంలో కూడా ఎంతమంది ఇలాంటి పనికి పూనుకున్నారు? అందుకే వీళ్ల పని హర్షణీయం. తెలుగు భాషలోని 56 అక్షరాలన్ని దేశాల వారితోనైనా మాట్లాడాలని సరదాగా వీళ్లు పెట్టుకున్న లక్ష్యం నెరవేరింది. అనువాదకుల సిరీస్‌లో భాగంగా, గతేడాది ప్రతిష్ఠాత్మక బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్ లాంగ్‌లిస్ట్‌లోని పదముగ్గురు అనువాదకులతోనూ సంభాషించారు. ఈ ఏడాది లాంగ్‌లిస్ట్‌లోని రిఫరెన్సుల్ని సాక్షాత్తూ 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' అడ్మినిస్ట్రేటర్ ఫియమెత్తా రోకో ఇచ్చి ఇంటర్వ్యూలకు సహకరించడం వీళ్ల విశ్వసనీయతకు చిహ్నం. ఈ సంభాషణలు ఈ ఏప్రిల్‌లోనే ప్రసారం అవుతాయి. అక్కడివాళ్లను ఇక్కడికి తెస్తున్నారు సరే, తెలుగువాళ్లు అటుపోయే మార్గమేమిటి? 'తెలుగులో గొప్ప రచయితలు చాలామంది ఉన్నారు. కానీ ముందు ఆంగ్లంలోకి అనువాదం కావడంబీ ముఖ్యంగా యూకే, యూఎస్‌లో ప్రచురితం కావడం అతిపెద్ద సవాలు. దానికి నాణ్యమైన అనువాదకులతో పాటు నిబద్ధత ఉన్న ప్రచురణకర్తలు అవసరం' అని చెబుతారు అనిల్. తెలుగు సాహిత్యంలో ఆ వాతావరణం క్రమంగా చోటుచేసుకుంటోందనీ, రెండేళ్లలో సానుకూల మార్పు చూడబోతున్నామనీ అంటారు. ఇది ఇంకోరకంగా హర్షణీయం.

# హరిహర వీరమల్లు.. ఈ బాక్సాఫీస్ టార్గెట్ సాధ్యమేనా?




టాలీవుడ్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రాల్లో హరిహర వీరమల్లు ఒకటి. ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్ తరచుగా వైరల్ అవుతూనే ఉన్నాయి. క్రిష్ దర్శకత్వంలో మొదలైన ఈ సినిమాకు రత్నం కుమారుడు జ్యోతిక్రిష్ణ ఫీనిషింగ్ టచ్ ఇస్తున్నాడు. పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఏకంగా ఐదేళ్లుగా నిర్మాణ దశలో ఉంది. ఈ కాలంలో సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయిందని, నిర్మాత ఏఎమ్ రత్నం పెట్టిన పెట్టుబడులను రికవర్ చేసుకోవాలంటే ఈ చిత్రం భారీ స్థాయిలో వసూళ్లు సాధించాల్సిన అవసరం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సినిమాను మార్చి 28న రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. కానీ




అయితే

వర్క్ కొంత బ్యాలెన్స్ ఉండడం వల్ల ఆ సమయానికి వస్తుందో లేదో తెలియని పరిస్థితి. ఇక సినిమా నిర్మాతలకు లాభాలు రావాలంటే ఈ మూవీ కనీసం 350 కోట్ల గ్రాస్‌ను సాధించాలి.

ఇది సాధ్యమవుతుందా అన్న ప్రశ్న అభిమానులనే కాదు, సినీ వర్గాలను కూడా వెంటాడుతోంది. పవన్ కళ్యాణ్ గత రెండు సినిమాలు వకీల్ సాబ్ (2021), భీమ్లా నాయక్ (2022) ఏది కూడా కనీసం 170 కోట్లు దాటలేదు. అయితే ఈ రెండు సినిమాల బాక్సాఫీస్ రన్‌ను చూస్తే 350 కోట్ల లక్ష్యానికి ఇంకా దూరంగా ఉన్నట్టే. కానీ హరిహర వీరమల్లు మాత్రం పూర్తిగా వేరే జానర్ కావడం విశేషం. ఇప్పటి వరకు వచ్చిన అప్‌డేట్స్ ప్రకారం ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ముఖ్యంగా హిందీ మార్కెట్‌పై ఎక్కువగా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. అందుకు కారణం పవన్ కళ్యాణ్ తాజా పొలిటికల్ స్టెప్పులే. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేసిన పవన్, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

ఇదే బజ్‌ను సినిమా ప్రోమోషన్స్‌కు మలచుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. హరిహర వీరమల్లు మొదటి వారం ఓపెనింగ్స్ బాగానే ఉండొచ్చు. ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ చిత్రం తొలి వారం 80-120 కోట్ల గ్రాస్ రాబట్టే అవకాశం ఉంది. అయితే సక్సెస్ అయ్యేందుకు కేవలం ఓపెనింగ్స్ సరిపోవు. స్ట్రాంగ్ కంటెంట్ ప్రమోషన్, మంచి రివ్యూలు ఉండాలి. ముఖ్యంగా బాలీవుడ్ మార్కెట్‌ను టార్గెట్ చేయాలంటే సినిమా విజువల్ గ్రాండియర్, ట్రైలర్ రెస్పాన్స్, మ్యూజిక్ అన్నీ హై స్టాండర్డ్‌లో ఉండాలి. ఈ చిత్రం తొలి భాగం హిట్ అయితేనే రెండో పార్ట్‌కు అవకాశం ఉంటుంది. మరోవైపు సినిమాటిక్ లెవెల్ లో హాలీవుడ్ రేంజ్ విజువల్స్ ఉండబోతున్నాయని మేకర్స్ చెబుతున్నా, ప్రేక్షకుల నుంచి అందుకు మద్దతు లభించాలంటే పవర్‌ఫుల్ కథ ఉండాల్సిందే. సినిమా బడ్జెట్ భారీగా పెరిగిన దృష్ట్యా, సినిమా విజయవంతమైతేనే లాభాలు వస్తాయి. ఇక పవన్ కళ్యాణ్ ప్రమోషన్స్‌కు అసలు సమయం ఇవ్వరనేది అందరికి తెలిసిందే. రాజకీయంగా పవన్ ప్రజల్లో పాపులర్ అయినా, అదే హవా బాక్సాఫీస్ వసూళ్లలో చూపించగలరా? హిందీ మార్కెట్‌లో ఈ సినిమా ఏ రేంజ్ బజ్ క్రియేట్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# చీర కట్టులో అందాల రాశి





'ఊహలు గుసగుసలాడే' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా పరిచయం అయిన రాశి ఖన్నా తక్కువ సమయంలోనే పలువురు యంగ్ హీరోలకు జోడీగా నటించింది. కెరీర్ ఆరంభంలో కాస్త బరువు ఎక్కువగా అనిపించిన రాశి ఖన్నా తెలుగు ప్రేక్షకుల కోసం, టాలీవుడ్‌లో ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశం కోసం రాశి ఖన్నా బరువు తగ్గింది. బరువు తగ్గిన తర్వాత రాశి ఖన్నా పేరుకు తగ్గట్టు మరింత అందంగా ఉందని అభిమానులు కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో రాశి ఖన్నా గురించి రెగ్యులర్‌గా ప్రచారం జరిగేలా ఆమె అందం ఉంటుంది అనడంలో సందేహం లేదు. ఈమధ్య కాలంలో తెలుగులో కాస్త ఆఫర్లు తగ్గడంతో తమిళ్‌లో ఈ అమ్మడు బిజీ అయ్యే ప్రయత్నాలు చేసింది. లక్కీగా ఈమధ్య తమిళ్, హిందీలో వరుసగా ఆఫర్లు దక్కుతున్నాయి. తెలుగులో ఈమె చివరగా థాంక్యూ లో నాగ చైతన్యతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాశి ఖన్నా తెలుగు వెండి తెరపై కనిపించలేదు. కానీ హిందీ, తమిళ్‌లో మాత్రం చాలానే సినిమాల్లో నటించింది. ప్రస్తుతం తెలుగులో తెలుసు కదా అనే సినిమాలో నటిస్తుంది. ఆ సినిమాతో రాశి ఖన్నా మళ్లీ టాలీవుడ్‌లో బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను ఈ అమ్మడు షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం తాజాగా మరోసారి రాశి ఖన్నా తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి చీర కట్టు అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. గ్రీన్ కలర్ చీరలో స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించి నడుము అందం చూపిస్తూ కన్నుల విందు చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు దాటినా, వయసు మూడు పదులకు చేరిన రాశి ఖన్నా మాత్రం ఇంకా 20 ఏళ్ల పడుచు అమ్మాయి మాదిరిగా చాలా అందంగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రాశి ఖన్నా అందమైన చీర కట్టు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంతటి అందంకు టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కక పోవడం విడ్డూరంగా ఉందని కామెంట్స్ వస్తున్నాయి. రాశి ఖన్నా ప్రస్తుతం చేస్తున్న సినిమాల విషయానికి వస్తే హిందీలో ఒక సినిమాకు కమిట్ అయింది. తెలుగులో తెలుసు కదా సినిమాను చేస్తుంది. సిద్దు హీరోగా నటిస్తున్న తెలుసు కదా సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ కనిపించనుండగా, అందులో ఒక హీరోయిన్‌గా రాశి ఖన్నా కనిపించబోతుంది. నీరజ కోన దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా కొన్ని కారణాల వల్ల స్లోగా సాగుతుంది. ఈ ఏడాదిలో సినిమా విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సిద్దు తో కలిసి నటిస్తున్న ఈ సినిమా తెలుగులో రాశి ఖన్నాను తిరిగి బిజీ చేస్తుందా అనేది చూడాలి.

# స్టార్ హీరోయిన్ మూవీ డైరెక్ట్ ఓటీటీ!



కరోనా సమయంలో చాలా సినిమాలు థియేట్రికల్ రిలీజ్ స్కిప్ చేసి ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యాయి. చిన్న హీరోల సినిమాల నుంచి పెద్ద హీరోల సినిమాల వరకు చాలా సినిమాలే ఓటీటీలో నేరుగా విడుదలైన సంగతి తెలిసిందే. అయితే గత రెండు మూడు సంవత్సరాల్లో ఓటీటీ డైరెక్ట్ రిలీజ్ అనేది తక్కువ అయింది. బాలీవుడ్ సినిమాలు ఓటీటీలో కొన్ని నేరుగా విడుదల అవుతున్నా సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు, తమిళ్ భాషల్లో పెద్ద స్టార్స్‌తో రూపొందిన సినిమాలు మాత్రం ఓటీటీలో నేరుగా స్ట్రీమింగ్ కావడం లేదు. థియేట్రికల్ రిలీజ్ తర్వాత ఓటీటీలో చూసే అవకాశంను కల్పిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఒక పెద్ద స్టార్ కాస్ట్ మూవీ నేరుగా ఓటీటీ స్ట్రీమింగ్‌కి రెడీ అయింది. నయనతార, మాధవన్, సిద్దార్థ్ ముఖ్య పాత్రల్లో నటించిన తమిళ్ మూవీ 'టెస్ట్'ను ఏప్రిల్ 4న డైరెక్ట్ ఓటీటీ స్ట్రీమింగ్‌కి సిద్ధం చేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన చేసింది. ఎస్ శశికాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాపై తమిళ్ ప్రేక్షకుల్లో అంచనాలు భారీగానే ఉన్నాయి. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిన టెస్ట్ సినిమాలో నయనతార పాత్ర అత్యంత కీలకంగా ఉంటుందని, ఇది లేడీ ఓరియంటెడ్ మూవీ అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. శశికాంత్, చక్రవర్తి రామచంద్ర సంయుక్తంగా నిర్మించిన 'టెస్ట్' సినిమా షూటింగ్ పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేశారు. నయనతార గతంలో నటించిన రెండు మూడు సినిమాలు సైతం ఓటీటీ ద్వారా నేరుగా విడుదల అయిన విషయం తెల్సిందే. నయనతార సినిమాలకు ఓటీటీ లో మంచి స్పందన ఉంది. గతంలో నేరుగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన సినిమాలతో ఓటీటీలు లబ్ది పొందాయని, అందుకే టెస్ట్ సినిమాను సైతం నేరుగా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారంటూ తమిళ్ సినీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. అన్నపూరణి సినిమా తర్వాత నయనతార నుంచి రాబోతున్న లేడీ ఓరియంటెడ్ సినిమా కావడంతో పాటు నేరుగా ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోతున్న సినిమా ఇదే. నెట్‌ఫ్లిక్స్ ఈమధ్య కాలంలో కంటెంకంట్ ఎంపిక చాలా జాగ్రత్తలు తీసుకుంటున్న విషయం తెల్సిందే. టెస్ట్ సినిమాకు భారీ మొత్తాన్ని ఖర్చు చేసి మరీ నెట్‌ఫ్లిక్స్ వారు కొనుగోలు చేశారని కోలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈమధ్య కాలంలో ఓ హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలకు దక్కని రేటు ఈ సినిమాకు దక్కిందని ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. నయన్ గత చిత్రాల ఫలితం నేపథ్యంలో టెస్ట్ పై అంచనాలు భారీగా పెరిగాయి.

# రాయలసీమ రౌడీ జనార్దన్ కథ ఏంటో..?




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సమ్మర్ రేసులో దిగబోతుండగా ఆ మూవీ తర్వాత రవి కిరణ్ కోలా డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ భారీ బడ్జెట్ తో రాబోతుందని తెలుస్తుంది. రవికిరణ్ కోలా ఈ సినిమా స్క్రిప్ట్ దశ నుంచే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఐతే ఈ సినిమా కథ రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో ఉంటుందని తెలుస్తుంది. అంతేకాదు లేటెస్ట్ గా ఈ సినిమా టైటిల్ ని రౌడీ జనార్ధన్ గా ఫిక్స్ చేశామని దిల్ రాజు లీక్ చేశాడు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమా రీ రిలీజ్ ప్రెస్ మీట్ లో విజయ్ దేవరకొండ రవి కిరణ్ కోలా సినిమా టైటిల్ లీక్ చేశాడు దిల్ రాజు. ఇదివరకు టైటిల్ చెప్పామన్న ఆలోచనలో రౌడీ జనార్ధన్ టైటిల్ రివీల్ చేశాడు. ఐతే ఇలా టైటిల్స్ లీక్ చేయడం చిరంజీవి నుంచి అలవరచుకున్నారేమో కానీ టైటిల్ చెప్పేశాక ఏంటి టైటిల్ చెప్పేశానా అని అనుకోవడం దిల్ రాజు వంతు అయ్యింది. ఇదిలా ఉంటే ఈ టైటిల్ చూసి రౌడీ ఫ్యాన్స్ నిజంగానే షాక్ అవుతున్నారు. రౌడీ జనార్ధన్ విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్ అని అంటున్నారు.




అంతేకాదు రాయలసీమ లో జరిగే కథ కాబట్టి తప్పకుండా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని ఫిక్స్ అవుతున్నారు. విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ఒక మంచి మాసివ్ హిట్ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. ఐతే కింగ్ డమ్ టీజర్ చూసే ఇది పక్కా ష్యూర్ షాట్ హిట్ అని డిసైడ్ అయిన విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ రవి కిరణ్ సినిమా టైటిల్ రౌడీ జనార్ధన్ అనే సరికి మరింత ఎగ్జైట్ అవుతున్నారు. విజయ్ దేవరకొండని అందరు ముద్దుగా రౌడీ స్టార్, రౌడీ హీరో అనేస్తుంటారు. అతను తన ఫ్యాన్స్ ని రౌడీస్ అంటుంటాడు. సో అతను కూడా రౌడీ హీరో అనేలా భావన కలిగించాడు. ఐతే ఈమధ్య తన పేరు మీద ఎలాంటి ట్యాగ్ లైన్ లు ఉండవు ది దేవరకొండ తప్ప అంటూ చెప్పుకొచ్చిన విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ టైటిల్ ని ఓకే చేశాడు అంటే రౌడీ ఫ్యాన్స్ ని అలరించేందుకే అని అనుకుంటున్నారు. ఈ సినిమా మిగతా కాస్ట్ అండ్ క్రూ ఎవరన్నది తెలియాల్సి ఉంది. దిల్ రాజు ఈ మూవీపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తుంది. స్క్రిప్ట్ దశలోనే సినిమా హిట్ అనేలా ఉందని టాక్. మే నెల నుంచి ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లే అవకాశం ఉందని తెలుస్తుంది.

# రామ్ కొత్త ప్రయోగం.. హిట్ డైరెక్టర్‌తో మిస్టరీ థ్రిల్లర్?



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కెరీర్‌లో లవ్ డ్రామా, మాస్ కమర్షియల్ సినిమాలతో మంచి హిట్స్ అందుకున్న విషయం తెలిసిందే. ఇక 'ఇస్మార్ట్ శంకర్' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వరుసగా మాస్ సినిమాలతో ప్రయోగాలు చేశాడు. కానీ చివరి కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో నిలవలేదు. అందుకే ఇప్పుడు కథల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం రామ్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తో హిట్ అందుకున్న మహేష్ బాబు దర్శకత్వంలో ఒక డిఫరెంట్ లవ్ డ్రామాలో నటిస్తున్నాడు. మళ్లీ తన లవ్ ఎనర్జీ చూపించబోతున్నారు. అదే సమయంలో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. కొత్త దర్శకుడితో కాకుండా, ఇప్పటికే తన స్టైల్‌ను ప్రూవ్ చేసుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలనుతో ఒక థ్రిల్లర్ ప్రాజెక్ట్ చేయాలని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆలోచన చేస్తున్నట్లు టాక్. ఇప్పటికే శైలేష్ కొలను 'హిట్' ఫ్రాంచైజీతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నాని హీరోగా 'హిట్ 3' తెరకెక్కిస్తుండగా, ఆ సినిమా తర్వాత రామ్‌తో థ్రిల్లర్ ప్రాజెక్ట్ చేయాలని సితార నిర్మాణ సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ కథ పూర్తిగా కొత్తగా ఉండేలా ఉండబోతోందట. రామ్ ఇంతవరకు నటించిన సినిమాల కంటే ఇది పూర్తిగా డిఫరెంట్ జానర్‌లో ఉండబోతుందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు రామ్ ఎక్కువగా యాక్షన్, రొమాంటిక్ కథలతో వచ్చారు. కానీ కథను ప్రధానంగా నడిపించే ఓ మిస్టరీ థ్రిల్లర్‌లో నటించడమే ఆయన కొత్త ప్రయోగమని చెప్పొచ్చు. ఈ సినిమాలో కథ కీలకమైనది, పాత్రలకు బలమైన స్కోప్ ఉంటుందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. కథకు న్యాయం చేసేందుకు శైలేష్ ఇప్పటికే ఇదివరకే స్క్రిప్ట్ మొదలుపెట్టినట్లు టాక్. ఈ ప్రాజెక్ట్ రూపం దాల్చితే, రామ్ కెరీర్‌లో ఇది ఒక డిఫరెంట్ హిట్ గా నిలవనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకపోయినా, సితార నాగవంశీ శైలేష్, రామ్ కాంబినేషన్‌ను సెటిల్ చేయడానికి చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అయితే, ఈ సినిమాపై రామ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. అలాగే రామ్ పోతినేని మరికొన్ని కథలపై కూడా చర్చలు జరుపుతున్నట్లు ఇటీవల కొన్ని కథనాలు వైరల్ అయ్యాయి. అందులో హరీష్ శంకర్ స్క్రిప్ట్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దానిపై ఇంకా అఫీషియల్ క్లారిటీ రాలేదు. అలాగే దిల్ రాజు ప్రొడక్షన్ లో కూడా ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయనున్నట్లు ఆ మధ్య టాక్ వచ్చింది. మరి ఈ కాంబినేషన్స్ పై రామ్ ఎప్పుడు క్లారిటీ ఇస్తారో చూడాలి.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana. Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City, Telangana. E-mail: prabhathasuryudunewsdesk@gmail.com PRGI Reg No : TGTEL/25/A0555